


సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com

# గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 18 జూలై 2025 పేజీలు 11


## నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో బల్దియా వర్కర్ల పాత్ర ఎంతో కీలకం

-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: బల్దియా పరిధిలో సానిటేషన విధులు నిర్వహించే వర్కర్లు,సిబ్బంది తప్పక వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. గురువారం రెడ్‌హిల్స్ లక్ష్మినగర్ కమ్యూనిటీహాల్‌లో వైద్య ఆరోగ్య శాఖ,రోటరీ క్లబ్ ,సర్వే జనా ఫౌండేషన్‌ల సంయుక్తం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా 389 మంది శానిటేషన్ వర్కర్లు వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకుని మందులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌ఓ డా. వెంకటి,బి.బి. నివారణ అధికారి డా. చల్లాదేవి,రోటరీ తరపున డా. రాజశేఖర్,మా చైర్మన్ డా. సునీతకుమార్,కార్పొరేటర్ జాఫర్,తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి, ఎం.ఎం.హెచ్.ఓ. డా. రవీందర్‌గౌడ్,వైద్యాధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివాలయ నగర్ ప్రాథమిక పాఠశాలకు

# కాంట్రాక్టర్ గ్రహణం...!

- టాయ్‌లెట్స్ మరమ్మత్తు పనులకు రూ. 3 లక్షలు నిధులు కేటాయింపు
- నిధులు మంజూరై ఏడాది గడుస్తున్నా ప్రారంభం కాని పనులు
- మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక పాఠశాల విద్యార్థుల అవస్థలు
- పట్టించుకోని జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు







**అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉంది అన్న చందంగా తయారయింది సూరారం డివిజన్ న్యూ శివాలయ నగర్ ప్రాథమిక పాఠశాల దుస్థితి. నిధులు మంజూరై సంవత్సరం గడుస్తున్నా నేటికీ మరుగుదొడ్లు, మూత్రశాలల పనులు ప్రారంభించకపోవడంతో బడి పిల్లల పరిస్థితి వర్ణాతీతంగా ఉంది. బహిర్భూమికి వెళ్లాలంటే బడి పిల్లలు ఇంటికి వెళ్లాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడిబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన నేర్పిస్తామంటూ ప్రచారం నిర్వహిస్తూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తుంది. ప్రభుత్వ ఆశయం గొప్పదైనప్పటికీ ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆశయం కాస్త అభాసుపాలు అవుతుంది. ఇందుకు నిదర్శనం సూరారం డివిజన్ లోని న్యూ శివాలయ నగర్‌లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలనే.**

కొంపల్లి, మేజర్‌న్యూస్‌: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ పరిధిలోని న్యూశివాలయ నగర్‌లో గల మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అవస్థలు వర్ణణా తీతంగా మారాయి. మిగతా 2లో

## వరద నీటి కాలువ పనులను వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : వరద నీటి కాలువ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు సూచించారు.మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషినగర్ కాలనీలోని నారాయణ కాలేజ్ నుండి దీప్తి శ్రీ నగర్ కాలనీ లోని సాయి సుకదం అపార్ట్మెంట్ వరకు రూ. 45లక్షల రూపాయల రూ 40 లక్షలతో నిర్మాణం చేపడుతున్న వరద నీటి కాలువ నిర్మాణ పనులను ఎమ్మెల్యే గాంధీ గురువారం జిహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ అధికారులు,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వరద నీటి కాలువ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలనీ అన్నారు.ప్రతి కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాం అని, సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఏఈ సంతోష్ వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్, నాయకులు అక్బర్ ఖాన్, ఎండి ఇబ్రహీం,నరేందర్ బల్లా, యూసఫ్, సందీప్ రెడ్డి, మహ్మద్ ఖాజా కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో స్వచ్ఛ షహర్‌గా

# గ్రేటర్ హైదరాబాద్

- కేంద్ర మంత్రి మనోహర్ లాల్ చేతుల మీదుగా స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డును స్వీకరించిన కార్యదర్శి, కమిషనర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):తెలంగాణలోనే స్వచ్ఛ షహర్ గా " గ్రేటర్ హైదరాబాద్" ఎంపికైన నేపథ్యంలో గురువారం న్యూఢిల్లీ లోనీ విజ్ఞాన్ భవన్ లో గృహనిర్మాణ , పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎం ఓ హెచ్ యు ఏ) నిర్వహించే జాతీయ కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీ మనోహర్ లాల్ చేతుల మీదుగా స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డును పురపాలక పట్టణాభివృద్ధి కార్యదర్శి డా కె ఇలాంబరితి, కమిషనర్ ఆర్ వి కర్ణన్ లు స్వీకరించారు. మిగతా 2లో

## శివాలయ నగర్ ప్రాథమిక పాఠశాలకు

# కాంట్రాక్టర్ గ్రహణం..!



**మొదటిపేజీ తరువాయి...** మరుగుదొడ్లు, మూత్రశాలలు, ఇతర మరమ్మతు పనుల నిర్వహణ కోసం ప్రభుత్వం నుండి నిధులు మంజూరై ఏడాది గడుస్తున్నా ఏఈ, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ఇప్పటి వరకు పనులు ప్రారంభానికి నోచుకోకపోవడం నిజంగా విద్యార్థుల దురదృష్టం. బాలురకు, బాలికలకు కేవలం ఒక్కొక్కటి చొప్పున చొప్పున పురాతన మరుగుదొడ్లు ఉండటం, అవి పూర్తిగా అధ్వాన్న స్థితిలో ఉండటంతో విద్యార్థులు బహిర్భూమికి వెళ్లాలంటే నరకంగా మారిపోయింది. కొందరు విద్యార్థులు పాఠశాల సమీపంలోనే వారి ఇళ్లు ఉండటంతో ఇంటికి వెళ్లి వస్తున్నారు. టాయ్‌లెట్స్ మరమ్మతు పనులకు మొత్తం రూ. 3 లక్షలు నిధులు కేటాయించగా ప్రస్తుతం లక్షా యాభై వేల రూపాయలు మంజూరయ్యాయి. అందులో కొంత మొత్తం 75 వేల రూపాయలు ఇప్పటికే కాంట్రాక్టర్‌కు అందజేసినప్పటికీ నామమాత్రంగా పని ప్రారంభించినట్లు చేసి వదిలి వేయడం జరిగిందని స్థానికులతో పాటు పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఏఈ, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటి వరకు కూడా పనులు పూర్తిస్థాయిలో ప్రారంభం కాకపోవడం పట్ల నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. న్యూశివాలయ నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సుమారు 100 విద్యార్థులు చదువుకుంటున్నారని, వారికి కావాల్సిన కనీస సదుపాయాల కల్పన విషయంలో అటు అధికారులు, ఇటు ప్రజా ప్రతినిధులు, జిల్లా విద్యాశాఖాధికారులు సైతం ఎవరూ పట్టించుకోవడం లేదని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రతీ విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యాబోధన తదితర అన్ని అంశాల్లో అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ తీర్చిదిద్దుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం అవి అమలుకు నోచుకోవడం లేదు. అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారవుతున్నాయి. దీంతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ప్రజలు, పిల్లల తల్లిదండ్రులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అధ్వాన్న స్థితిల్లో పాఠశాల నిర్వహణ ఉంటే తల్లిదండ్రులు తమ పిల్లలను ఎలా చేర్పించేదంటూ పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖా ఉన్నతాధికారులు, ప్రభుత్వ పెద్దలు స్పందించి అవినీతి, నిర్లక్ష్య అధికారులు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## తెలంగాణలో స్వచ్ఛ షహర్‌గా

# గ్రేటర్ హైదరాబాద్




**మొదటిపేజీ తరువాయి...** స్వచ్ఛ సర్వేక్షణ్-2024 సర్వేలో 10 లక్షలు ఆపైన జనాభా కలిగిన%ఎ%"వ్యర్థాల రహిత నగరం' కేటగిరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిబి 6 వ ర్యాంక్ తో 7 స్టార్ రేటింగ్ పొంది దేశ వ్యాప్తంగా రాష్ట్రాల కేటగిరీలో స్వచ్ఛ షహర్ గా గ్రేటర్ హైదరాబాద్ నిలిచింది. ఓ డి ఎఫ్ లో వాటర్ం సర్టిఫికేట్ కూడా జి హెచ్ ఎం సి కి అవార్డ్ దక్కింది.గత సంవత్సరం గ్రేటర్ హైదరాబాద్ 9వ ర్యాంక్‌తో 5 స్టార్ హోదా పొందింది.అవార్డ్ ల స్వీకరణ కార్యక్రమంలో శానిటేషన్ ఏ సి రఘు ప్రసాద్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఎస్ ఈ కోటేశ్వరరావు, ఈ ఈ శ్రీనివాసరెడ్డి, ఏ ఎస్ బి ఎం యశశ్రీ, రెడ్డి,శానిటేషన్ సూపర్ వైజర్ సుదర్శన్, శానిటేషన్ కార్మిదర్శి ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

## సిప్‌అబాకస్ పోటీల్లో పద్మారావునగర్ విద్యార్థుల ప్రతిభ



సీతాఫలమండి మేజర్ న్యూస్: సిప్‌అబాకస్ రీజినల్ ప్రోడిజీ పోటీల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి పలు బహుమతులు గెలుచుకున్నారని పద్మారావునగర్ ప్రాంచైజీ నిర్వాహకురాలు అనురాధ రజనీకాంత్ తెలిపారు. ఈ మేరకు గురువారం పద్మారావునగర్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులను అభినందించారు. సిప్‌అబాకస్ రీజినల్ ప్రోడిజీ-2025 పేరిట ఇటీవల కాంపిటీషన్ నిర్వహించగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన పలు సెంటర్ల విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ విభాగాల్లో జరిగిన పోటీల్లో పద్మారావు నగర్ సెంటర్ విద్యార్థులు పలు మెడల్స్, ట్రోఫీలను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పద్మారావునగర్ సెంటర్ ఎల్‌సీఎల్ అనురాధ రజనీకాంత్ మాట్లాడుతూ.. చిన్నారుల్లో మానసిక గణన నైపుణ్యాల మెరుగు, సంఖ్యా సామర్థ్యాల అభివృద్ధి, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, మేధస్సు పెరుగుదలకు అబాకస్ ఎంతగానో దోహద పడుతుందన్నారు. విద్యారంగంలో కీలకమార్పులు, టెక్నాలజీలను చిన్నప్పటి నుంచి ఔపోషన పట్టేందుకు అబాకస్ ఓ కీలక సాధనమన్నారు. కార్యక్రమంలో కోర్స్ ఇన్‌స్ట్రక్టర్లు సుచరిత, కవిత, విద్య, సంఘమిత్రులతో పాటు విర్యార్థులు, తల్లితండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యా శాఖ ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశం

### రాష్ట్ర ఆర్.అండ్ బి. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ఆదేశాలమేరకు రాష్ట్ర రోడ్డు ,సినీమాటోగ్రాఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రత్యేకంగా తన కార్యాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమీక్షించారు. ఈ సమీక్షాలో ప్రధానంగా ప్రభుత్వ స్కూళ్ళు,కాలేజీల్లో చదువుతున్న తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాంకేతిక విద్యా అంటే ఐ.టి.ఐ.,పాలిటెక్నిక్,ఇంజనీరింగ్ విద్యపై మొగ్గు చూపుతున్నారని పాలిటెక్నిక్ విద్యపై గతంకంటే నేడు ఏక్కువ అడ్మిషన్లు అవుతున్నాయని, సుమారు 25 ప్రిన్సిపాల్స్,30కి పైగా హెడ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని,ఇందులో 13 కొత్త పాలిటెక్నిక్ కాలేజీలు వచ్చినట్లు,వాటికి నేటికి పోస్టులు మంజూరు కాలేదని పాలిటెక్నిక్ ఎస్సీ,ఎస్టీ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు,లైజన్ ఆఫీసర్ మీసాల సైదులు తమ ఆవేదనను వ్యక్తంచేశారు. నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్‌లోని పాలిటెక్నిక్ కాలేజీలో ఇప్పటివరకు పోస్ట్ మంజూరు కాలేదని,దయచేసి రాష్ట్ర ప్రభుత్వం సాగర్ పోస్టుతోపాటు మిగతా కొత్త గా ఏర్పాటు చేసిన 12 పాలిటెక్నిక్ కాలేజీలకు ప్రిన్సిపాల్,హెడ్ పోస్టులను మంజూరు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్య వ్యవస్థలో రాష్ట్ర మంత్రి ప్రత్యేకంగా రాష్ట్ర మంత్రి విద్యాశాఖాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, సమస్యలు తెలుసుకోవడం ఎంతో అభినందనీయమని,విద్యా



వ్యవస్థలో నెలకున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే పరిష్కరించేందుకు తగిన చొరవ తీసుకుంటే,విద్యార్థుల తల్లిదండ్రులు, లెక్చరర్స్ కోరుతున్నారు. 1995,1996లో పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ద్వారా అసోసియేట్ లెక్చరర్స్‌గా భర్తీ అయిన ఏస్సీ,ఏస్టీ ఉద్యోగులకు ఉన్న విద్యార్హతలను పరిగణలోకి తీసుకోవాలని,45శాతం మార్కులు డిగ్రీ,పి.జి.ఉంటే చాలు అనే రూల్స్ ఉన్నావని,ఇదే రూల్స్‌లోడిగ్రీతోనే జనరల్ కేటగిరి అతను సెక్రెటరిగా పదవిలో ఉన్నారని,తమకు ఎందుకు ఇవ్వడంలేదంటూ ఆయన ప్రశ్నించారు.

# ఆర్.వెంకటేశ్వరరావును గౌరవ డాక్టరేట్ తో సత్కరించనున్న గీతం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతదేశ మౌలిక సదుపాయాల అభివృద్ధికి చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఆర్.వీ.ఆర్. ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, చైర్మన్ ఆర్.వెంకటేశ్వరరావుకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ను, శనివారం నిర్వహించే 16వ స్నాతకోత్సవంలో ప్రదానం చేయనుంది. మరో ఇద్దరు విశిష్ట వ్యక్తులు-కల్పక్కంలోని ఇందిరాగాంధీ అణు పరిశోధనా కేంద్రం పూర్వ డైరెక్టర్ డాక్టర్ బి.వెంకట్రామన్, ప్రపంచ ప్రఖ్యాత సామాజిక వ్యవస్థాపకుడు, ప్యాడ్ మాన్ గా ప్రసిద్ధి చెందిన అరుణాచలం మురుగనాథం లకు గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేయనున్న విషయం విదితమే. ఆర్.వీ.ఆర్. అని ఆప్యాయంగా పిలువబడే వెంకటేశ్వరరావు భారతదేశ మౌలిక సదుపాయాల రంగంలో ఒక మార్గదర్శక శక్తి. తన దార్శనిక నాయకత్వంలో ఆర్.వీ.ఆర్. ప్రాజెక్ట్స్ జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందిన సంస్థగా ఎదిగింది. నాణ్యత, వినూత్న ఆవిష్కరణ, సకాలంలో పూర్తిచేయడం వంటి నిబద్ధతకు ప్రసిద్ధి చెందింది. రవాణా, శక్తి, నీటి వనరులు, పట్టణ మౌలిక సదుపాయాలు వంటి కీలక రంగాలలో ఆయన కృషి విస్తరించి ఉంది. ఆర్.వీ.ఆర్. పూర్తి చేసిన ప్రతి ప్రాజెక్టు దేశ పురోగతికి అర్థవంతంగా దోహదపడుతోంది అనడంలో అతిశయోక్తి లేదు. అటు వ్యాపార విజయాలతో పాటు, ఇటు ఆర్.వీ.ఆర్. సామాజిక అభివృద్ధికి, ముఖ్యంగా విద్యా రంగంలో లోతైన నిబద్ధతను ప్రదర్శించారు. రామ్ లాల్ ప్రభుజీ ఎడ్యుకేషన్ ట్రస్ట్ కింద నెలకొల్పిన రామా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ చైర్మన్ గా, గ్రామీణ భారతదేశానికి ప్రపంచ స్థాయి విద్యా సౌకర్యాలను తీసుకురావడానికి పరివర్తనాత్మక కార్యక్రమాలకు ఆయన నాయకత్వం వహించారు. ఈ ప్రయత్నాల లో డిజిటల్ తరగతి గదులు, ఆధునిక అభ్యాస సాంకేతికతలు, విద్యా వాతావరణం యొక్క ఏకీకరణ వంటి వాటి ద్వారా పేద విద్యార్థులు విజయం సాధించడానికి సాధికారత కల్పిస్తున్నారు.గీతం గౌరవ డాక్టరేట్లను ఆయా రంగాలలో శ్రేష్ఠత, నాయకత్వం, సామాజిక ప్రభావాన్ని ప్రదర్శించే వ్యక్తులకు ప్రదానం చేస్తారు. శ్రీ ఆర్. వెంకటేశ్వరరావును ఆయన దార్శనిక నాయకత్వం, దేశ నిర్మాణ ప్రయత్నాలు, విద్య, సమాజ అభివృద్ధి పట్ల అంకితభావాలను గుర్తించి గౌరవిస్తోంది.

# నా గొంతు శృతిలోన..!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃనాగొంతు శృతిలోన శీర్షికన పాటల విభావరి త్యాగరాయగానసభలో జరిగింది. డా.జేమ్స్ వాట్ కొమ్ము,సుధ జేమ్స్ వాట్ సౌజన్యంతో మార్కండేయ ఈవెంట్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.మార్కండేయులు మార్కండేయ ఈవెంట్ అధ్యక్షులు. దుర్గారావు దంపతులు (టిక్‌టాక్ ఫేం ) ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు.లక్ష్మీరత్నం గాయని పాల్గొన్నారు.1మిలియన్ వ్యూవర్స్ దాటిన సాంగ్..నాది నక్కిలేసు గొలుసు పాటకు దుర్గారావు దంపతులు డ్యాన్స్ వేసి ఉర్రూతలూగించారు. రాం ద్రోణంరాజు కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

# లొంగిపోయిన మావోయిస్ట్ సంజీవ్, దీనా దంపతులు

## పోరు వద్దు ఊరు ముద్దు : సి పి సుధీర్ బాబు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :మావోయిస్ట్ పార్టీకి చెందిన దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సెక్రటేరియట్ మెంబర్, గద్దర్ సమకాలికుడు మాల సంజీవ్ అలియాస్ అశోక్ అలియాస్ లెంగు దాదా, అతని భార్య పెరుగుల పార్వతి అలియాస్ దీనా రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు ముందు గురువారం లొంగిపోయారు. ఈ దంపతులిద్దరూ నాలుగున్నర దశాబ్దాలపాటు మావోయిస్టు పార్టీలో పని చేసినట్లు సీపీ సుధీర్ బాబు వెల్లడించారు. సంజీవ్ 1980లో మావోయిస్టు పార్టీకి చెందిన జననాట్య మండలిలో చేరాడు. గద్దర్ నాయకత్వంలో పనిచేసిన సంజీవ్ అనంతర పరిణామాల్లో మణుగూరు దళంలో పనిచేసి, డివిజనల్ కమిటీ సభ్యునిగా ఎదిగాడు. ఆ తర్వాత ఏటూరునాగారం, పాండవ, మహదేవపూర్ దళాల్లో పని చేశాడు. ఆ తర్వాత 2001లో రాష్ట్ర కమిటీ సభ్యునిగా, ఉత్తర తెలంగాణా స్పెషల్ జోన్ కమిటీ పరిధిలో పని చేశాడు. అనంతరం 2003లో దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీకి బదిలీ అయ్యాడు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం అయిలాపూర్ అడవుల్లో, తాజాగా బీజాపూర్ అడవుల్లోని నేషనల్ పార్క్ ఏరియాలో జరిగిన ఎన్కౌంటర్ల నుంచి తప్పించుకున్నాడు.అదేవిధంగా సంజీవ్ భార్య పెరుగుల పార్వతి అలియాస్ దీనా 1992లో నల్లమల ప్రాంతంలోని పీపుల్స్ వార్ గ్రూపు అప్పర్ ప్లాటూన్ దళంలో చేరారు. ఆ తర్వాత పనగల్ దళంలో పనిచేశాక జననాట్య మండలిలో చేరింది. విశాఖ జిల్లా గాలికొండ ఏరియా దళంలో పని చేశాక, దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీకి, ఛత్తీస్ గఢ్ కు బదిలీ అయి అక్కడి చైతన్య నాట్య మంచ్ లో చేరింది. మాల సంజీవ్ ను 2007లో వివాహం చేసుకున్న దీనా ప్రస్తుతం రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా పనిచేస్తున్నారు. మాడ్ డివిజన్ లో జరిగిన ఎన్కౌంటర్ ఘటన నుంచి దీనా తప్పించుకున్నారు. నక్సల్ దంపతుల గురించి వివరిస్తున్న రాచకొండ సీపీ సుధీర్ బాబు ఈ సందర్భంగా రాచకొండ సీపీ సుధీర్ బాబు మీడియాతో మాట్లాడుతూ, 'పోరు వద్దు-ఊరు ముద్దు' పిలుపును పునరుద్ఘాటిస్తున్నట్లు చెప్పారు. అడవుల్లోని నక్సలైట్లు జనజీవన స్రవంతిలోకి రావాలని ఆయన కోరారు. తెలంగాణా ప్రభుత్వం లొంగిపోయిన నక్సలైట్లకు అవసరమైన అన్ని పునరావాస కార్యక్రమాలను అందిస్తుందని చెప్పారు. కాలం చెల్లిన సిద్ధంతాలను వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని మావోయిస్టులకు రాచకొండ సీపీ సుధీర్ బాబు పిలుపునిచ్చారు.

## హైపర్‌సైట్ సిస్టమ్‌తో వేరియన్ హాల్సియోన్‌తో క్యాన్సర్ చికిత్సలో అగ్రగామిగా బసవతారకం క్యాన్సర్ హాస్పుటల్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ %డ% రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, హైదరాబాద్, హైపర్‌సైట్ సిస్టమ్ తో వేరియన్ హాల్సియోన్ని నేటి నుంచి రోగులకు అందుబాటులోనికి తెచ్చింది తద్వారా సంస్థను భారతదేశంలో ఖచ్చితమైన క్యాన్సర్ చికిత్సలో అగ్రగామిగా నిలిచింది. దక్షిణ భారతదేశంలోనే ఈ అత్యాదునిక రేడియేషన్ యంత్రం మొట్టమొదటి కాగా, దేశంలో రెండవది ఆసియాలో అత్యంత అధునాతన వ్యవస్థలలో ఒకటిగా నిలుస్తుంది. ఈ అత్యాధునిక రేడియోథెరపీ చికిత్స కు సంబంధించిన వ్యవస్థ రోగి సంరక్షణకు గణనీయమైన ప్రయోజనాలను తెస్తుంది. హాల్సియాన్ వ్యవస్థ అల్ట్రా-ఫాస్ట్ చికిత్సలను 10 నిమిషాల్లోపు పూర్తి చేయడానికి వీలు కల్పిస్తుంది మరియు మెరుగైన కణితి స్థానికీకరణ కోసం హై-రిజల్యూషన్ సాఫ్ట్ టిష్యూ ఇమేజింగ్‌ను అందించడమే కాకుండా ఆఫ్‌లైన్ అడాప్టివ్ థెరపీ వర్క్‌ఫ్లోలకు మద్దతు ఇస్తుంది. వైద్యులు చికిత్స ప్రణాళికలను మధ్యలో ఆలస్యం లేకుండా పూర్తి చేయడానికి వీలు కలిపిస్తుంది. దీని పేషెంట్-సెంట్రిక్ డిజైన్ విస్తృత-బోర్ గ్యాంట్రీ, ప్రశాంతమైన విజువల్ ఎలిమెంట్స్ మరియు మెరుగైన సౌలభ్యం కోసం నిశ్శబ్ద ఆపరేషన్‌ను అందిస్తుంది, అదే సమయంలో సురక్షితమైన సంరక్షణ కోసం ఇమేజింగ్ మోతాదును తగ్గిస్తుంది. ఈ జోడింపు రీజియన్‌లోని రోగుల సేవలో సాంకేతికత, సమర్ధత మరియు కరుణను కలపడం ద్వారా ఆంకాలజీ శ్రేష్టతను అభివృద్ధి చేయడంలో హాస్పిటల్ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.

## తక్కువ ధరలో క్యాన్సర్ నిర్ధారణ.. కేవలం రూ.9,999కే పెట్ సిటీ సేవలు షురూ

### పంజాగుట్టలో పెట్ సీటీ విభాగాన్ని ప్రారంభించిన ఆర్థీ స్కానింగ్స్ అండ్ ల్యాబ్స్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: రేడియాలజీ, పాథాలజీ రంగంలో సేవలందిస్తున్న ప్రముఖ సంస్థ ఆర్థీ స్కానింగ్స్ అండ్ ల్యాబ్స్, పంజాగుట్టలో తమ అత్యాధునిక పెట్ సిటీ విభాగాన్ని ప్రారంభించింది. అందరికీ ఉన్నత స్థాయి ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో, ఈ సేవలను కేవలం రూ.9,999 ధరతో అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రస్తుతం మార్కెట్లో దీని ధర రూ.18,000 నుండి రూ.25,000 వరకు ఉంది. రోగుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, కచ్చితమైన ఫలితాలు ఇచ్చేలా దీనిని డిజైన్ చేశారు. ఈ సందర్భంగా ఆర్థీ స్కానింగ్స్ అండ్ ల్యాబ్స్ రేడియాలజిస్ట్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.అరుణ్‌కుమార్ గోవిందరాజన్ మాట్లాడుతూ.. "పెట్ సిటీ అనేది క్యాన్సర్‌ను గుర్తించడానికి, చికిత్స సమయంలో రోగి స్పందనను ట్రాక్ చేయడానికి, గుండె లయలను అంచనా వేయడానికి, మెదడు రుగ్మతలను చూడటానికి ఉపయోగపడే డయాగ్నొస్టిక్ సాధనం. ఇంతకు ముందు అధిక ఖర్చు వల్ల ఈ ఆధునిక సంరక్షణను పొందలేకపోయిన వేలాది మంది రోగులకు కీలకమైన పరీక్షను అందుబాటులోకి తీసుకురావడం మాకు గర్వకారణం" అని అన్నారు. ఒక వ్యాధిని నిర్ధారించే ఖర్చు, రోగి చికిత్సను భరించలేనంత పేదవాడిని చేయకూడదనే ఆర్థీ లక్ష్యాన్ని ఈ విభాగం సాకారం చేయనుంది.

# ఎన్ఐఆర్ఎం, సిబీ మైనింగ్ ఒప్పందంతో బ్లాస్టింగ్ టెక్నాలజీకి నూతన దిశ




మాదాపూర్ మేజర్ న్యూస్ : నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ మరియు సిబీ మైనింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య దేశవ్యాప్తంగా కంట్రోల్డ్ బ్లాస్టింగ్ ప్రాజెక్టుల కోసం ఒక ప్రాథమిక అవగాహన ఒప్పందం కుదిరింది, హైదరాబాద్‌లో కేంద్ర గనుల మంత్రిత్వ శాఖకు చెందిన ఎన్ఐఆర్ఎం డైరెక్టర్ డాక్టర్ శ్రీపాద్ ఆర్ నాయక్, సిబీ మైనింగ్ వ్యవస్థాపకుడు మరియు ఎండీ సిబీ లూకోస్ ఈ ఎంఓయూపై సంతకాలు చేసారు, ఈ భాగస్వామ్యంతో సురక్షితమైన, కచ్చితమైన బ్లాస్టింగ్ టెక్నాలజీలు దేశంలో అందుబాటులోకి రావడంతోపాటు, మైనింగ్, రోడ్లు, విద్యుత్ ప్రాజెక్టులు వంటి కీలక నిర్మాణాల్లో పనులు వేగవంతం కానున్నాయి, ఇప్పటికే సిబీ మైనింగ్ తన ఆధునిక టెక్నాలజీతో కోల్ ఇండియా లిమిటెడ్ కు చెందిన సీసీఎల్, ఈసీఎల్ ప్రాంతాల్లో తీయలేని బొగ్గు నిల్వలను వెలికితీసి, రాళ్ల బ్లాస్టింగ్, తవ్వకాలు, వ్యర్థాల తొలగింపులో గొప్ప నైపుణ్యం సంపాదించింది, అలాగే రాక్ ఇంజినీరింగ్, రాక్ మెకానిక్స్ రంగాల్లో 35ఏళ్లుగా ఎన్ఐఆర్ఎం శాస్త్రీయ పరిశోధనల ద్వారా ప్రాజెక్టులకు సాంకేతిక సహకారం అందిస్తూ వస్తోంది, భౌగోళిక సంక్లిష్టతల కారణంగా 2-3 కోట్ల టన్నుల బొగ్గును తీయలేని సమస్యకు అత్యాధునిక బ్లాస్టింగ్ పద్ధతులు సమాధానమని సిబీ లూకోస్ తెలిపారు, సిబీ మైనింగ్ అగ్రగామి సంస్థగా నిరూపితమైందని, ఈ భాగస్వామ్యంతో అత్యంత క్లిష్టమైన రాక్ ఇంజినీరింగ్ సమస్యలకైనా పరిష్కారాలు సిద్ధం చేయగలమని డాక్టర్ శ్రీపాద్ ఆర్ నాయక్ పేర్కొన్నారు, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ శ్రీ సత్యసాయి జిల్లా పెద్దకోటలో అదానీ గ్రీన్ ఎనర్జీ 500 మెగావాట్ల చిత్రావతి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులో ఈ రెండు సంస్థలు కలిసి పనిచేస్తుండగా, ఇంతకు ముందు రాజస్థాన్ రావత్‌భాటా ఎన్‌పీసీఐఎల్ అణు విద్యుత్ ప్లాంటు నిర్మాణంలోనూ సిబీ మైనింగ్-ఎన్ఐఆర్ఎం సేవలందించాయి, భవిష్యత్‌లో మైనింగ్, మౌలికసదుపాయాల నిర్మాణ రంగాల్లో భద్రత, ఉత్పాదకత, సుస్థిరత పెంచడంలో ఈ భాగస్వామ్యం కీలకపాత్ర పోషిస్తుందని, జాతీయాభివృద్ధి లక్ష్యాలను సాకారం చేయడంలో ఇది కీలకదిశగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## నల్లపోచమ్మ దేవాలయం సింహ ద్వారం ప్రారంభం





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం సంగీత్ నగర్ లో దివంగత మాధవరం సుదర్శన్ రావు జ్ఞాపకార్థం శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవి ఆలయం సింహ ద్వారం నిర్మించారు. గురువారం మాధవరం అభిలాష్ రావు పాల్గొని నల్లపోచమ్మ దేవాలయం సింహ ద్వారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొమ్ము సత్తయ్య, ఆలయ అధ్యక్షులు కొమ్ము రాజు, రాజ్ కుమార్, శివశంకర్, చావ రవి, దేవేందర్, నారాయణ, చందు కిష్టయ్య, గోవిందు, శంకర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్టర్ డిజిటల్ హెల్త్"కు హెల్త్‌కేర్‌లో అత్యంత ప్రభావవంతమైన డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ అవార్డు




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఆరోగ్య రంగంలో డిజిటల్ మార్పులను సాధన చేస్తున్న ఆస్టర్ డిజిటల్ హెల్త్ సంస్థకు, "మోస్ట్ ఇంపాక్ట్‌ఫుల్ డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ ఇన్ హెల్త్‌కేర్ అవార్డు లభించింది. ఈ ప్రతిష్టాత్మక గౌరవాన్ని, హైదరాబాద్‌లో నిర్వహించబడిన ప్రముఖ ఆరోగ్య సాంకేతిక సదస్సులో ఎలెట్స్ టెక్నో మీడియా సీఈఓ డా. రవి గుప్త చేతులమీదుగా ప్రదానం చేశారు. ఈ అవార్డు, ఆస్టర్ సంస్థ తన ఫిజిటల్ కేర్ మోడల్ ద్వారా ఆరోగ్యసేవల్లో ఫిజికల్ (ఫిజికల్). డిజిటల్ (డిజిటల్) సేవల సమ్మిళితాన్ని సుసంపన్నంగా అందించడంలో చేసిన విశేష కృషికి గుర్తింపుగా అందింది. అవార్డు స్వీకార వేళ, డా. హర్ష రాజారం, సీఈఓ, ఆస్టర్ డిజిటల్ హెల్త్, తన బృంద సభ్యులు వినీత్ సుకుమారన్, రవి కుమార్ రెడ్డి, జెస్సీ ప్రియాలతో కలిసి వేదికపై గౌరవాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన డా. హర్ష రాజారం, ఫిజికల్ మరియు డిజిటల్ ఆరోగ్య సేవలను సమ్మిళితంగా అందించి, రోగులకు సులభతరం, సమర్థవంతం, సురక్షితమైన చికిత్సను చేరవేయడమే మా లక్ష్యం. ఈ గౌరవం మా ప్రయత్నాలను గుర్తించడమే కాక, భవిష్యత్‌లో మరిన్ని వినూత్న మార్పులకు ప్రేరణనిస్తుంది," అని అన్నారు. ఆస్టర్ డిజిటల్ హెల్త్, ఆరోగ్య రంగంలో డిజిటలైజేషన్‌కు దోహదపడుతూ, టెక్నాలజీ ద్వారా సేవల నాణ్యతను మెరుగుపరిచే దిశగా ముందడుగు వేస్తున్న సంస్థగా గుర్తింపు పొందింది.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM VII ADDITIONAL METROPOLITAN MAGISTRATE R.R.DISTRICT AT: HAYATHNAGAR
O.S.No. 561 OF 2025

BETWEEN:
1. Ailagoni Lavanya, W/o Late Ailagoni Pedda Mankaiah, Aged about : 37 years, OCC: House wife, R/o. H.No. 1-19, Bacharam, Hayathnagar, R.R.District, Telangana State Pin code - 501505.
2. Ailagoni MaMa, W/o. Thotakura Mallikarjun, D/o. Late Ailagoni Pedda Mankaiah, Aged about : 24 years, OCC: House wife, R/o.3-19, Tallasingaram, Choutuppal, Yadadri district, Telangana state Pin code:- 508252. 3. Ailagoni Vignesh, S/o Late Ailagoni Pedda Mankaiah, Aged about: 22 years, Occ: Student, R/o. H.No. 1-19, Bacharam, Gowrelli, Hayathnagar, R. R. District, Telangana State Pin code - 501505. 4. Ailagoni Akhila D/o. Late Ailagoni Pedda Mankaiah, Aged about: 21 years, Occ: Student, R/o. H.No. 1-19, Bacharam, Gowrelli, Hayathnagar, R.R.District, Telangana State, Pin code - 501505. ... Petitioners/ Plaintiffs
and
1. The Tahasildar, Hayathnagar Mandal, R.R. Dist.
2. All Concerned ...Respondents/ Defendants

Please take Notice that the Plaintiff No.1 herein filed the above suit for Declaration of Legal Heirs of Late. Ailagoni Pedda Mankaiah, S/o Late A. Jangaiah H/o A Lavanya against The Tahasildhar Hayathnagar Mandal, Ranga Reddy District and All Concerned and same is coming up for your appearance and stand Posted to 12-08-2025 before the above said Hon'ble Court.
You are hereby therefore requested to appear before the above said Hon'ble Court on 12-08-2025 at 10.30. A.M. either in Person or through your Advocate, failing which, the matter will be heard and determined in accordance with the law.

SCHEDULE OF THE PROPERTY

ALL THAT the piece and parcel of open land bearing Open plot in Survey No. 50, admeasuring Extent: 282 sq. yds, or equivalent to 237.75 sq. mtrs., situated at Bacharam Village, Hayathnagar Mandal (Presently Abdullapurmet Mandal), R.R.District. Within the jurisdiction of the Sub-Registrar, Hayathnagar, within the jurisdiction of the Sub-Registrar, Hayathnagar and bounded by:- NORTH: Land belongs to Anjamma SOUTH :: Land belongs to Rangaiah EAST :: 66' Wide road WEST :: 9' wide Road

// BY ORDER OF THE COURT //
M/s. K.SRINIVAS REDDY, Advocate
Plot No.25, D.No.11-14-304, Siri Nagar Colony, L.B.Nagar, Hyderabad-74, Cell No. 9848416541.

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
OS.No.2848 of 2025

Between:
1. Tadaboina Padma W/o late Tadaboina Krishna, aged 48 years R/o: 1-2-366/138, Domalguda, Hyderabad-500020 2. Tadaboina Shiva Kumar S/o Tadaboina Krishna, aged 33 years, Occ: Unemployed, Rio: 1-2-366/138, Domalguda, Hyderabad-500020 3. Tadaboina Sravanthi W/o Tadaboina Santosh & D/o Late Tadaboina Krishna Aged 27 years, Occ: Unemployed, R/o: 1-2-365, Phool Bagh, Domalguda, Hyderabad -500029 4. Tadaboina Maheshwari D/o Late Tadaboina Krishna Aged 24 years, Occ: Unemployed, Rio: 1-2-366/138, Domalguda, Hyderabad-500020
...Plaintiffs
AND
1. To The Tahsildar, Musheerabad (M) Hyderabad.
2. To whomsoever it may concern
...Defendants
To
SUIT FOR DECLARATION OF LEGAL HEIRS
All Concerned

Please take notice that the Plaintiffs filed the above suit for declaration to declare the plaintiffs as legal heirs of Late Tadaboina Krishna died on 12-02-2025. The above suit posted to 14-08-2025 for your appearance before the Hon'ble court. It any person or persons having interest or any objections for declaring the plaintiffs as legal heirs, then they may appear in person/s or through their counsel on 14-08-2025 at 10:30 AM before the Hon'ble Court and put forth their objections if any, failing which orders will be passed in their absence. Take notice accordingly.

(BY ORDER OF THE HON'BLE COURT)
M. SURESH M.A., LL.B., B.P.R.
ADVOCATE T.S. & A.P. HIGH COURTS
MIG-2, Block-12, Flat-13, APHB Colony, Opp. to Sundaraiah Park Main Gate, 2nd Right, BAGHLINGAMPALLY, HYDERABAD - 500044
Ph. : 2767 4440, Cell : 98495 37044

# బోనాల పండుగ సందర్భంగా ఏర్పాట్లు ముమ్మరం చేయాలి

## ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి






కాప్రా, మేజర్ న్యూస్: బోనాల నిర్వహణ, వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొనిసదుపాయాలు కల్పనకు తగిన చర్యలు తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి సూచించారు.గురువారం కమలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో కాప్రా డీసీ జగన్ అధ్యక్షతన బోనాల పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్ని విభాగాల అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు అందరూ తమ డివిజన్ల లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.అధికారులు చిత్త శుద్ధితో పని చేసి ఉప్పల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ 1 నియోజకవర్గంగా తీర్చి దిద్దాలని కోరారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారా నికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, ఏసిపిలు చక్రపాణి, వెంకట్ రెడ్డి, ఈఈ నాగేందర్, జలమండలి ఎండీ సంతోష్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్‌జెఎప్ఐసిఆర్‌సి రాష్ట్ర మానవ హక్కుల సంఘం మహిళా అధ్యక్షురాలిగా ఎల్ శ్రావణి నియామకం

## శ్రావణిని సన్మానించిన ఎంపీ ఈటెల రాజేందర్





జవహర్ నగర్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్ర సామాజిక న్యాయ మండలి సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్‌నేషనల్ సివిల్ రైట్స్ కౌన్సిల్, నేషనల్ ఆంటి క్రైం , హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎస్‌జెఎప్ఐసిఆర్‌సి) తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా ఎల్ శ్రావణి నియామకమయ్యారు. ఎస్‌జెఎప్ఐసిఆర్‌సి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ చెరుకు రమేష్ ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించి తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా ఎల్ శ్రావణిని నియమించారు. ఈమేరకు మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నూతనంగా నియామకమైన శ్రావణికి నియామయపత్రం అందజేశారు. అనంతరం శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ...జాతి, కుల, మత, వర్ణ , లింగ రాజకీయపరమైన వివక్షకు గురవ్వకుండా వ్యక్తుల రక్షణ కోసం రూపొందించినవే మానవ హక్కులు అని, మానవ హక్కుల పరిరక్షణ కోసం మానవహక్కుల సంఘం ఎంతో కృషి చేస్తుందన్నారు. వారు చేస్తున్న సేవలను గుర్తించి ఎస్‌జెఎప్ఐసిఆర్‌సి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ చెరుకు రమేష్ కమిటి సభ్యులను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రంగా శ్రీనివాస్‌గౌడ్, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ మైలారం పద్మావతి, సెక్రటరి కల్లేటి శ్రీనివాస్, సభ్యులు దయమంతి, ప్రవళిక, శోభారాణి, భాగ్యరేఖ, లలిత తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావుకు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : బిజెపి రాష్ట్ర కార్యాలయం లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచంద్రరావు ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా,ఎమ్మెల్సీగా,న్యాయవాదిగా పార్టీ కోసం ఆయన అహర్నిశలు సేవలు అందించారన్నారు.రామచందర్ రావు నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని నాకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, రాజేష్, శ్రీనివాస్ నాయుడు, యోగిరాజ్, రామాపురం శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, మణిపాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, భూపతి రెడ్డి, శ్రవణ్, వేణుగోపాల్, శ్రీధర్ గౌడ్, మహిళా నాయకురాలు రజిత, కవిత మరియు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతికి చిహ్నమైన బోనాలను శాంతియుతంగా జరుపుకుందాం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ సంస్కృతికి చిహ్నమైన బోనాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సుల్తాన్ బజార్ డివిజన్ ఏసిపి కే మట్టయ్య పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ కె నరసింహ ఆధ్వర్యంలో వివిధ గుడి కమిటీల నేతలు, రాజకీయ నాయకులు, సామాజిక కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి, ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 20 , 21 లో జరిగే బోనాలను భక్తి ప్రపత్తులతో ప్రజలు జరుపుకోవాలని కోరారు. ఎటువంటి అసాంఘిక చర్యలకు తావు లేకుండా ఐక్యమత్యం, భక్తి భావం ప్రతి ఒక్కరిలో ఉండాలని సూచించారు. అనుమానిత వ్యక్తులు తారసపడితే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ఖర్జూర సాగుతో చరిత్ర సృష్టించిన సంపంగి గ్రూప్

## -గిన్నీస్ రికార్డుల్లో స్థానం



అమీర్ పేట,మేజర్ న్యూస్:రియల్ ఎస్టేట్,ప్రకృతి వ్యవసాయం,హాస్పిటాలిటీ రంగాల్లో ఆరేళ్లుగా అనేక రికార్డులు సృష్టిస్తున్న సంపంగి గ్రూప్, తెలంగాణలో ఖర్జూర సాగును విజయవంతం చేసి మరో అరుదైన ఘనతను సాధించింది.తమ సంస్థలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆదాయాన్ని, ఆరోగ్యాన్ని,ఆనందాన్ని తిరిగి అందించడం ద్వారా సంపంగి గ్రూప్ ఈ అసాధ్యాన్ని సుసాధ్యం చేసింది.ఈ అద్భుతమైన కృషికి గాను గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంపంగి గ్రూప్ పేరును రికార్డుల్లో నమోదు చేసింది.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు సంపంగి గ్రూప్‌ను అభినందించారు.సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేస్తూ డాక్టర్ రమేష్ ఆదర్శంగా నిలిచారని,వారి పరిశోధనలకు గిన్నీస్ రికార్డు లభించడం మన ప్రాంత ప్రజలందరికీ గర్వకారణమని మంత్రి అన్నారు.అన్నా హజారే తర్వాత ఈ అవార్డు రమేష్ కి రావడం గొప్ప అనుభవమని,ఇది వారి కుటుంబ సభ్యులకు,సంపంగి గ్రూప్ ఉద్యోగులందరికీ గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు.భవిష్యత్తులో రైతులందరూ ఈ తరహా వ్యవసాయం చేసి లాభాలతో పాటు మంచి ఆరోగ్యాన్ని పొందాలని కోరారు.రమేష్ కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# ఎస్ఆర్ హెచ్ ఫ్యామిలీ' సెలూన్‌ని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ఎమ్మెల్యే గాంధీ

## పాల్గొన్న కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,ఉప్పలపాటి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ కాంతివనంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ ఆర్ హెచ్ సెలూన్ ను గురువారం సినిమాటోగ్రఫీ %డ% రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ముఖ్య అతిథిగా హాజరై పీఏసీ చైర్మన్,స్థానిక శాసనసభ్యులు అరెకపూడి గాంధీ,కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, ఎస్ ఆర్ హెచ్ మేనేజింగ్ డైరెక్టర్లు రమేష్ ,ఉపేందర్ తో కలిసి, నటి దివి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన హంగులతో 10వ బ్రాంచ్ %ూ=ు% ఫ్యామిలీ సెలూన్ ను ప్రారంభించడం ఎంతో శుభ పరిణామమన్నారు.ఈ సెలూన్ దినదినాభివృద్ధి చెందాలని, భవిష్యత్తులో మరిన్ని బ్రాంచ్ లను ప్రారంభించు కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సెలూన్ నిర్వాహకులు విచ్చేసిన అతిథులను శాలువా కప్పి బొకేలతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సెలూన్ నిర్వాహకులు మాదాసు రమేష్, ఉపేందర్ వారి కుటుంబ సభ్యులు తిరుపతి, సింహాద్రి, బాలు యాదవ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన డీసీ రాజు



కాప్రా, మేజర్ న్యూస్:ఉప్పల్ సర్కిల్ ఉపకమిషనర్ గా గద్వాల రాజు బాధ్యత లను స్వీకరించారు. గురువారం ఆయన సైనిక్ పురి లోని నివాసంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.

# ఆఫీసర్స్ కాలనీలో పోచమ్మ దేవాలయంను శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయంగా పేరు మార్పు



- ఎరు మార్చిన వారిపై చర్యలు తీసుకోవాలి
- దేవాదాయ ధర్మదాయ శాఖ కమీషనర్‌కు పటేల్ నగర్ బస్తీ వాసుల ఫిర్యాదు
- అధికారుల పర్యవేక్షణా లోపం
- ఒకటే దేవాలయానికి రెండు బోనాల చెక్కులు
- అధికారుల తీరుపై బస్తీ వాసుల అవాక్కు

వనస్థలిపురం,మేజర్ న్యూస్ః దేవాదాయ దర్మాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రజాధనం వృదా అవుతుంది. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం దేవాలయాలకు అందించే బోనాల చెక్కుల పంపిణీ ఇష్టానుసారంగా సాగుతుంది. చెక్కుల పంపిణీలో ఉన్నతాధికారుల పర్యవేక్షణా లోపం కింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్య ం మూలంగా ప్రజాధనం వృధా అవుతుందన్న ఆరోపణలు వస్తున్నాయి. అందులో భాగంగానే బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్‌కాలనీలో ఉన్న ఒకటే ఆలయానికి శ్రీ పోచమ్మ దేవాలయం పేరుతో ఒక చెక్కు, శ్రీ రేణు కా ఎల్లమ్మ దేవాలయం పేరుతో మరో చెక్కు ఎండోమెంట్ శాఖ నుంచి మంజూరయ్యాయి. ఆఫీసర్స్ కాలనీలో ఉన్న దేవాలయం గత 50 సంవత్సరాల క్రితం నుంచే చిన్న గుడిగా పోచమ్మ దేవాయలంగా ఉందని తాము అప్పటి నుంచే పూజలు చేశేవారమని పటేల్‌నగర్ బస్తీ వాసులు తెలిపారు. ఈ దేవాలయానికి పోచమ్మ దేవాలయం పేరు మీద గత 16 సంవత్సరాల నుంచి బోనాల చెక్కులు అందుతున్నాయని దేవాలయం చైర్మన్ బోడ శేఖర్ ఆనంద్ తెలిపారు. భూమి పట్టా దారులే పోచమ్మ దేవాలయం కోసం 2 వందల గజాల స్థలం వదిలారని, లే అవుట్ తరువాత దాత సామ వెంకట్‌రెడ్డి మరో 50 గజాల స్థలం ఇచ్చారని అప్పటి నుంచి ఆలయాన్ని అభివృద్ధిచేసుకుంటు బోనాల ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నామని పటేల్‌నగర్ బస్తీ వాసులు తెలిపారు. తాజాగా ఈ మధ్య కొంత మంది కాలనీ వాసులు శ్రీ పోచమ్మ దేవాలయం పేరు మార్చి రేణుకా ఎల్లమ్మ దేవాలయం అంటు దౌర్జన్యంగా ఆలయం మీద పేరు మార్చడంతో పాటు అక్రమంగా బోనాల చెక్కును కూడా పొందారని ఈ విషయంపై దేవాదాయ శాఖ తగు విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని పోచమ్మ దేవాలయ కమిటి చైర్మన్ బోడ ఆనంద్ శేఖర్, ప్రధాన కార్యదర్శి బోడ దశరథ, జాయింట్ సెక్రటరీ కొంగర జంగయ్య, కోశాధికారి జెనిగె అశ్విన్‌కుమార్, బస్తీ వాసులు బోడ మల్లయ్య, బోడ సంజీవ, బోడ శ్రీ శైలం, బోడ సంపత్, బోడ వరలక్ష్మి, బోడ అంజయ్య లు కోరారు. ఈ మేరకు దేవాదాయ ధర్మదాయ శాఖ కమీషనర్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా అనంతవేణి కాలనీ, పటేల్‌నగర్ బస్తీ వాసులు కలిసిపోచమ్మ దేవాలయంలో బోనాల పండుగను నిర్వహిస్తున్నట్లు అనంతవేణి కాలనీ అధ్యక్షులు రాపోలు తిరుమలేష్ తెలిపారు.

# వేరే సర్వే నెంబర్‌తో భూ కబ్జా చేసి నిర్మాణం చేపడుతున్న మహిళపై చర్యలు తీసుకోవాలి : బాధితులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం రోశయ్య బంధువు అంటూ బెదిరింపులకు పాల్పడుతూ ఓ మహిళ భూ కబ్జా చేసి నిర్మాణం చేపడుతున్నట్లు బాధితులు మీడియా ముందు తమ గోడు వెళ్లబోసుకున్నారు. గురువారం ఎల్లమ్మబండలో బాధితుడైన స్థల యజమాని ఖాజా షుజాఉద్దీన్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్ 57 లో తమ కుటుంబానికి చెందిన స్థలంలో రేణిగుంట్ల శ్రీదేవి స్థలాన్ని ఆక్రమించి ఐదు అంతస్తుల భవనం నిర్మిస్తున్నదని తెలిపారు. ఆమెకు చెందిన నిర్మాణం అనుమతులు, ఆమె స్థల పత్రాలు అన్ని కూడా శంషిగూడ సర్వే నంబర్ 32లో ఉన్న, ఆమె చేపడుతున్న నిర్మాణం పై సంబధిత అధికారులకి కలిసి ఫిర్యాదు చేసిన, అధికారులు ఎవరూ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోవటం లేదని ఆరోపించారు. రేణుగుంట్ల శ్రీదేవి తాను మాజీ ముఖ్యమంత్రి దివంతగత నేత రోశయ్య కుటుంబ సభ్యురాలినని, తమను, అధికారులను బెదిరింపులకు గురి చేస్తుందని అన్నారు. శ్రీదేవి చేపడుతున్న నిర్మాణం పై అనుమతులలో, ఆమె స్థల సంబధిత పత్రాలలో, వారికి చెందిన స్థలం సర్వే నం 32లో ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తున్న, ఆమె మాత్రం సర్వే నంబర్ 57లోని తమ స్థలంలో నిర్మాణం చేస్తున్నదని అన్నారు. శ్రీదేవి చూపెడుతున్న పత్రాలలో ఆమె స్థలం సరిహద్దు తూర్పు భాగంలో సర్వే నంబర్ 29 చూపెడుతుండగా, రెవెన్యూ రికార్డ్స్ లలో సర్వే నంబర్ 29 సరిహద్దులు పడమర, దక్షిణంలో సర్వే నంబర్ 57 ఉన్న కూడా అధికారులు గుర్తించటం లేదని అన్నారు. ఆమె నిర్మిస్తున్న భవనం పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. శ్రీదేవి చేపడుతున్న నిర్మాణం తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్న జిహెచ్‌ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసిన, టౌన్ ప్లానింగ్ సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడటం లేదని ఆరోపించారు.

# రాష్ట్రవ్యాప్త సమ్మెకు దిగుతాం ...



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కుకింగ్ గ్యాస్ డెలివరీ కార్మికులను వేధిస్తున్న గ్యాస్ డీలర్లపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాపిత సమ్మెకు దిగుతామని తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. కార్మిక శాఖ అధికారులకు తమ సమస్యలపై ఫిర్యాదులు చేస్తున్న పట్టించుకోవడంలేదని, ఇకముందు కార్మిక శాఖ అధికారుల భరతం కూడా పడతామని ఆయన పేర్కొన్నారు. గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ నేతల మీడియా సమావేశంలో కార్యవర్గము, సలహాదారులు కలిసి యూనియన్ అధ్యక్షులు నకిరేకల్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు .రాష్ట్రంలో 30 వేల మంది గ్యాస్ డెలివరీ వర్కర్స్ వివిధ గ్యాస్ డీలర్ల వద్ద పనిచేస్తున్నారని తెలిపారు. వీరికి ఏ ఒక్క గ్యాస్ ట్రేడర్ కూడా కార్మిక శాఖ నిబంధనలు పాటించడం లేదని ఆవేదన చెందారు . జీతాలు ఇవ్వకుండా, ఈఎస్ఐ, పిఎఫ్ చెల్లించకుండా అకారణంగా కార్మికులను తొలగిస్తున్నారని వాపోయారు. గౌరవ సలహాదారులు చామకూర రాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కార్మిక శాఖ అధికారులు పూర్తిగా నిద్రపోతున్నారని , అతి త్వరలో కార్మిక శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. గత మూడు నెలల క్రితం కమిషనర్ ను లిఖితపూర్వకంగా అపాయింట్మెంట్ కోరిన, ఇప్పటివరకు అపాయింట్మెంట్ ఇవ్వ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సలహాదారులు కె వి గౌడ్ మాట్లాడుతూ.. గ్యాస్ ఏజెన్సీలు అనేక రకాల వేధింపులకు పాల్పడుతున్నప్పటికీ కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. గ్యాస్ ఏజెన్సీల యాజమాన్యాలు తమకు ఉన్న రాజకీయ, ఆర్థిక బలాన్ని అడ్డుపెట్టుకొని వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి బుర్ర చంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ.. పిఎఫ్ ,ఈఎస్ ఐలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పారు. గత రాష్ట్ర ప్రభుత్వం తీసు కువచ్చిన 904 మెమోను తక్షణమే రద్దు చేయాలని కోరారు. కార్మిక శాఖ అధికారులకు గురు వారం సమ్మె నోటీసులు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో నరసిం గరావు ,అజయ్ రెడ్డి శ్రీకాంత్, బి రాజశేఖర్, ఎన్ అశోక్, యాదయ్య పాల్గొన్నారు.

# టి.ఎస్.అర్.టి.సి బస్సులను గౌరవప్రదమైన ప్రయాణానికి ఆదర్శంగా మార్చుదాం : ఈథేమ్స్ విద్యార్థుల అధ్యయనం



సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఉచిత బస్ ప్రయాణ పథకాన్ని స్వాగతించిన మహిళల కోసం పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను మరింత గౌరవప్రదంగా మార్చాల్సిన అవసరముందని ఈథేమ్స్ బిజినెస్ స్కూల్ విద్యార్థులు తమ అధ్యయనంలో తెలిపారు. "గౌరవమే టికెట్" అనే నినాదంతో 43 రోజుల పాటు సాగిన ఈ పరిశోధనలో 480 మంది మహిళలను సర్వే చేసి, బస్సుల్లో ఎదురవుతున్న అసౌకర్యాలు, భద్రతా లోపాలను గుర్తించారు.

సర్వేలో 52% మంది మహిళలు ప్రయాణంలో అసౌకర్యం ఉందని పేర్కొనగా, కేవలం 23% మందికే భద్రతా టూల్స్ గురించి అవగాహన ఉంది. వీటికి పరిష్కారంగా విద్యార్థులు ు లింగ సున్నితత్వ శిక్షణ, క్యూఅర్ కోడ్ ఫిర్యాదు వ్యవస్థ, మెరుగైన టాయిలెట్లు, బైస్టాండర్ శిక్షణ పోలీసుల పహారా వంటి చర్యలను సూచించారు.ప్రచార హ్యాష్‌ట్యాగ్‌ల ను రూపొందించి పలు కార్యక్రమాలు సైతం ప్రతిపాదించారు.ఈ అధ్యయనాన్ని టి.ఎస్.అర్.టి.సి ఎండి వీసీ సజ్జనార్, మరియు మహిళా భద్రత శాఖ డీజీ శిఖా గోయెల్ స్వాగతించారు. "మహిళల భద్రతపై ఇది గొప్ప దిశానిర్దేశం," అని వారు అభిప్రాయపడ్డారు.ఫ్రాన్స్, జపాన్, సింగపూర్ వంటి దేశాల్లోని ప్రయాణ భద్రతా విధానాలను గుర్తు చేస్తూ, మనం కూడా అంతర్జాతీయ ప్రమాణాలను అనుసరించాల్సిన అవసరముందని విద్యార్థులు సూచించారు.

ప్రజా రవాణా మనదే... గౌరవప్రదంగా మార్చే బాధ్యత కూడా మనదే అంటూ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు.

# ఎస్ ఆర్ హెచ్ ఫ్యామిలీ సెలూన్‌ని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ తెలంగాణ కేబినెట్ సినిమాటోగ్రఫీ %డ% రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శేరి లింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, టాలీవుడ్ నటి దివి వాద్య, ప్రగ్యా నయన్ లతో పాటు ఎస్ ఆర్ హెచ్ మేనేజింగ్ డైరెక్టర్లు రమేష్ మరి యు ఉపేందర్ తో కలిసి ప్రారంభించారు. లగ్జరీ బ్యూటీ అండ్ గ్రూమింగ్ లో కొత్త అధ్యాయాన్ని తెలుపుతూ చలనచిత్రం మరియు వ్యాపార సంఘాల నుండి గౌరవనీయమైన అతిథుల కలయికతో గుర్తిం చబడింది. ఎస్ ఆర్ హెచ్ ఫ్యామిలీ సెలూన్ అనేది ఒక ప్రీమియం యునిసెక్స్ సెలూన్, ఇది హెయిర్‌కేర్, స్కిన్‌కేర్, మేకప్ మరియు గ్రూమింగ్‌లో ప్రపంచ స్థాయి సేవలను అందిస్తుంది. ఆధునిక అత్యాధునిక సాంకేతికతతో రూపొందించబడిన ఈ ఫ్యామిలీ సెలూన్ తన ఖాతాదారులకు అందం అనుభవాలను పునర్నిర్వచించడమే లక్ష్యంగా పెట్టుకుంది. కోమటిరెడ్డి వెంకారెడ్డి ప్రసంగిస్తూ తెలంగాణలో ఇలాంటి వ్యవస్థాపక వెంచర్‌లు పెరుగుతున్నందుకు నేను సంతోషిస్తున్నాను. ఎస్ ఆర్ హెచ్ ఫ్యామిలీ సెలూన్ కేవలం వ్యాపారమే కాదు– ఇది స్థానిక ఉపాధిని సృష్టిస్తోంది మరియు ప్రపంచ స్థాయి సేవా ప్రమా ణాలను ప్రోత్సహిస్తోంది. వ్యవస్థాపకులు మరియు సిబ్బందిని నేను అభి నం దిస్తు న్నాను మరియు వాటిని మరింత విస్తరించాలని ఆశిస్తున్నాను. లాంచ్ ఈ వెంట్‌లో మాట్లాడుతూ, దివి తన ప్రశంసలను పంచుకున్నారు: ఎస్ ఆర్ హెచ్ ఫ్యామిలీ సెలూన్ యొక్క విజన్ మరియు డిజైన్‌తో నేను నిజంగా ఆక ట్టుకున్నాను. శ్రద్ధ, వృత్తిపరమైన సిబ్బంది మరియు నిర్మలమైన వాతావరణం స్వీయ-సంరక్షణ కోసం దీనిని సరైన గమ్యస్థానంగా మార్చాయి. ఈ ఉత్తేజకరమైన ప్రయాణంలో జట్టు గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఎస్ ఆర్ హెచ్ ఫ్యామిలీ సెలూన్ పురుషులు మరియు మహిళలు ఇద్దరికీ అనుకూలమైన విస్తృత సేవలతో, సెలూన్ ఈ ప్రాంతంలో ట్రెండ్‌సెట్టర్‌గా మారనుందని మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ అన్నారు.

# వనస్థలిపురం భాష్యంలో ఘనంగా నూతన విద్యార్థుల స్వాగత వేడుక

## ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం భాష్యం పాఠశాల నూతన విధ్యార్దుల స్వాగత వేడుక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె. సుజాత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విధ్యార్దులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. విధ్యార్దులకు విద్యతో పాటు సాంస్కృతి కార్యక్రమాలు ఎంతో అవసరమని, వాటి వల్ల మానసిక వికాసం, శారీరక ధృఢత్వం చేకూ రుతుందని ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ సుజాత తెలిపారు. ఈ సందర్భంగా నూతన విధ్యార్దినీ, విధ్యార్దులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. లిటిల్ ఛాంప్స్ ప్రిన్సిపాల్ హేమ మాట్లాడుతూ భావి భారత పౌరులుగా దేశ ఔన్నత్యాన్ని పెంచే వారిగా నేటి బాలలు ఎదగాలని ఆకాంక్షిస్తు ఆశీస్సులు అందజేశారు. పాఠశాల చైర్మన్ భాష్యం రామక్రిష్ణ, సి.ఈ.ఓ చైతన్య, జడ్ ఇ ఓ అంకమరావు తమ ఆశీస్సులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఎస్ రావు నగర్‌లో.. కళా సిల్క్ మేళా ఏర్పాటు

- చేనేత వస్త్ర ప్రియులను,కళాభిమానులను
- ఆకట్టుకుంటున్న... కళాఖండాల సంబరం
- సరసమైన ధరలకే తయారీ ఉత్పత్తులు: నిర్వాహకులు వికాస్ జైన్
- సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరలు











కాప్రా,మేజర్ న్యూస్: కాప్రా సర్కిల్ ఏఎస్ రావు నగర్ మైదానంలో ఏర్పాటు చేసిన కళాసిల్క్ మేళా ఆహుతు లను ఆకట్టుకుంటుంది. దేశంలోని నలుమూలల నుంచి 62 మంది హస్త కళాకారులు తయారు చేసి తీసుకుని వచ్చిన వస్త్రాలు, అనేక రకాల హస్తకళా వస్తువులు వినియోగదారు లను విపరీతంగా ఆకట్టు కుంటున్నాయి. చేనేత వస్త్ర ప్రియులను,కళాభిమానులను విశేషంగా ఆకట్టుకుంటుంది ఈ కళాసిల్క్ వస్త్ర ప్రదర్శన.
ఈ కళామేళాలో కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక ప్రతిమలు, ఆకర్షణీయమైన ముత్యాల దండలు, మగువల మనసు దోచే కళాత్మకమైన ఆభరణాలు, గృహాలను అందంగా అలంకరించుకునేందుకు వివిధ రకాల గృహోపకరణా లు, లెదర్, జూట్ బ్యాగ్లు, వివిధ రకాల ఆయుర్వేద ఔషధాలు,స్వచ్ఛమైన సాండిల్ అగర్బత్తులు వంటివి ఎన్నో రకాల వస్తువులు అందుబాటులో ఉన్నాయి.
ఈ మేళాలో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి . భాగల్పూర్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్, లినెన్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్ తో పాటు లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్ లక్నో చికాన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్ వన్గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్షీట్స్, కొండపల్లి బొమ్మలు ఇక్కడి ప్రదర్శనలో వినియోగ దారులను విశేషంగా అకట్టుకుంటున్నాయి

సరసమైన ధరలకే : నిర్వాహకులు వికాస్ జైన్
ఈ సందర్భంగా కళా సిల్క్ మేళా నిర్వాహకులు వికాస్ జైన్ మాట్లాడుతూ... చేనేత వస్త్ర ప్రియులకు నాణ్యమైన చేనేత వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్ వస్తువులను సరసమైన ధరలకే (నేరుగా తయారీ ధరలకే) అందించాలనే సంకల్పంతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశామన్నారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధర్లలో ఉండే ఈ మేళాలో దేశంలోని పేరెన్నిక గల ప్రాంతాల నుండి నేరుగా చేనేత కార్మికులు తయారు చేసిన మన్నిక గల వస్త్రాలను అందిస్తున్నామని ఆయన వివరించారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

చేనేత హస్త కళకు ప్రభుత్వ ప్రోత్సాహం అవశ్యం:శిరీష రెడ్డి
చేనేత హస్త కళలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ మహిళా నాయకురాలు క్యాప్రా శిరీష రెడ్డి అన్నారు. ఎఎస్ రావు నగర్ సొసైటి గ్రౌండ్లో ఏర్పాటు చేసిన కళాసిల్క్ చేనేత హస్తకళల ప్రదర్శనను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చేనేత హస్తకళాకారులను మరింతగా ప్రోత్సహించే దుకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగకరమన్నా రు. ఇందులో తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల కళాకారులు తయారు చేసిన కళారూపాలను ప్రదర్శించడం వల్ల వినియోగదారులకూ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె తెలిపారు.

చేనేత హస్తకళలను ఆదరించడం బాధ్యత: కాసం మహిపాల్ రెడ్డి
చేనేత హస్తకళలను ప్రజలు ఆదరించాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కాసం మహిపాల్ రెడ్డి అన్నారు. ఏఎస్ రావు నగర్ సొసైటి గ్రౌండ్లో కళాసిల్క్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళ ప్రదర్శనను ఆయన సందర్శించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా చేనేత హస్త కళలను నూతనంగా రూపొందించడం అభినందనీయమన్నారు. చేనేత వస్త్రాలను విరివిగా వినియోగించి, ఆదరించా ల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

# జాతీయ వడ్డెర సంఘం నూతన కమిటీ ఎన్నిక

- స్థానిక సంస్థలలో వడ్డారులకు ప్రాధాన్యత కల్పించాలి
- జులై 25న వడ్డెరల రాష్ట్రవ్యాప్త పర్యటనలు
- జాతీయ వడ్డెర సంఘం నేతల వెల్లడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో వడ్డెరలకు అన్ని రాజకీయ పార్టీలు ప్రాధాన్యత కల్పించాలని వడ్డెర సంఘం నేతలు కోరారు. గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో వడ్డెర సంఘం జాతీయ ,రాష్ట్ర కమిటీ నేతలను ఎన్నుకున్నారు.
జాతీయ వడ్డెర సంఘం నూతన అధ్యక్షులు పీట్ల శ్రీధర్,రాష్ట్ర అధ్యక్షులు
వల్లపు శివ,యువజన సంఘం జాతీయ అధ్యక్షులు వేముల భరత్ లకు వడ్డెర సంఘం నాయకులు కుంచాల ఏడుకొండలు,లోకనాథం, బత్తుల లక్ష్మీకాంతయ్య, వల్లెపు మొగిలి,
బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ
నియామక పత్రాలను అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ..
విద్యా, ఉద్యోగ ,రాజకీయ సామాజిక పరంగా వెనుకబడిన వడ్డరులను చైతన్య పరిచేందుకు నూతన కార్యవర్గం రాష్ట్ర వ్యాప్త పర్యటనలు చేయాలని తెలిపారు.
78 స్వతంత్ర భారతదేశంలో చట్టసభల్లో వడ్డెర్ల గురించి మాట్లాడే గొంతుక లేక పోవడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కాశ్మీర్ టు కన్యాకుమారి కొరకు చేసిన పాదయాత్రలో సామాజిక న్యాయం ద్వారా బలహీన కులాలను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నట్లుగా తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి
రేవంత్ రెడ్డి తన పాలనలో వడ్డర్లకు ప్రాధాన్యత కల్పిస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.విద్యాపరంగా వెనుకబడిన వడ్డెర విద్యార్థులకు దరఖాస్తు చేసుకున్న ప్రతి గురుకులంలో సీట్లు కేటాయించాలి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పీట్ల గోపాల్, దేరంగుల నరసింహ, ఎత్తరి గుర్రాజ్, శివరాత్రి ఎల్లయ్య, పల్లం రమేష్, దండువుల శేఖర్ వెంకటస్వామి, వల్లపు గణేష్, కొమ్మరాజుల శేఖర్, వల్లపు చంద్రశేఖర్, ఆలకుంట్ల శేఖర్, దండుగుల స్వామి, తాండూర్ రాములు, గండికోట యాదయ్య, ఒంటి పులి నాగరాజు, గుంజ శ్రీనివాస్, శివరాత్రి వెంకన్న, గిరీష్ కుమార్, కొమర శ్రీనివాస్ ,సంపంగి శంకర్, పీట్ల వేణుగోపాల్, రామచంద్ర బోదాస్ రవి తదితరులు పాల్గొన్నారు.

### హైటెక్ సిటీలో 50 వేల చదరపు అడుగులతో 1000 సీట్లతో భారీ కార్యాలయం




గచ్చిబౌలి మేజర్ న్యూస్ : బ్రిగేడ్ గ్రూప్‌కి చెందిన నిర్వహిత కార్యాలయాల విభాగం బజ్ వర్క్స్ హైద రాబాదులో తన కార్యక లాపాలను మరింత విస్తరిస్తూ హైటెక్ సిటీ మైండ్‌స్పేస్ బిజినెస్ పార్క్‌లో 50,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో 1000 సీట్లతో కూడిన ఆధునిక సౌకర్యాలతో కొత్త కార్యాలయాన్ని ప్రారంభించనుంది, ఇందులో క్యాఫెటీరియా, వెల్‌నెస్ రూమ్, కలబోరేటివ్ జోన్లు, ఫోన్ బూత్‌లు, సాధారణ బోర్డు గది, అనేక మీటింగ్ రూమ్‌లు వంటి అన్ని వసతులు ఉండబోతున్నాయి, ఇప్పటికే 'ఆరో అర్బైట్' వద్ద 'అర్బన్ ఫారెస్ట్' థీమ్‌లో విజయవంతంగా కేంద్రాన్ని నిర్వహిస్తున్న బజ్ వర్క్స్ ఈసారి 'మోడ్ జోన్' అనే కొత్త థీమ్ ఆధారంగా కార్యాలయాన్ని రూపొందిస్తోంది, ఇది ఆధునిక జీవనశైలి వేగానికి ప్రతిబింబంగా జెన్ సిద్ధాంతాల శాంతతను కలబోసే విధంగా ఉండనుందని కంపెనీ పేర్కొంది, రాయ్ దుర్గ్ మెట్రో స్టేషన్‌కు కేవలం 650 మీటర్ల దూరంలో స్కైవాక్ కనెక్టివిటీ, టీఎస్ ఆర్ టీసీ బస్సులు, క్యాబ్‌లు, క్యాంపస్ పార్కింగ్ సౌకర్యం, అలాగే రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (34 కి.మీ), సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ (18 కి.మీ), గచ్చిబౌలి వంటి కీలక వ్యాపార ప్రాంతాలకు సులభంగా చేరుకునే అవకాశం ఈ కేంద్రానికి పెద్ద బలంగా నిలవనుంది, హైదరాబాద్ ఐటీ, కార్పొరేట్, స్టార్టప్ రంగాలకు మరింత ఆధునిక వర్క్‌స్పేస్ అవకాశాలు అందిస్తుందనే విశ్వాసం వ్యక్తం అవుతోంది.

# బీఆర్ఎస్ నేత నర్సింగ్ రావు కన్నుమూత



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమకారుడు,బీఆర్ఎస్ మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షుడు, ఎమ్మార్పీఎస్ మల్కా జిగిరి సర్కిల్ కార్యదర్శి జిలుగు నర్సింగ్ రావు(48) బుధవారం రాత్రి కన్నుమూశా రు. ఈ నెల 9వ తేదిన ఆయన ప్రమాద వశాత్తు ద్విచక్ర వాహనం పైనుంచి కింద పడి గాయా లపాలైనారు. వెంటనే బాధితుడిని నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుడు నర్సింగ్ రావు తెలంగాణ ఉద్యమంలో చురు కుగా పాల్గొన్నారు. ఆయన మరణవార్త తెలు సుకున్న పలువురు బీఆర్ఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు పాత మల్కాజిగిరిలోని నివాసానికి వచ్చి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

### జీతో అప్నా ఘర్'లో పాలసీబజార్ ఉద్యోగులకు ఇళ్లు, కార్లు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: అత్యుత్తమ ప్రతిభ చూపిన పాలసీబజార్ ఉద్యోగులకు తమ 'జీతో అప్నా ఘర్' ప్రోగ్రామ్ లో భాగంగా ఇళ్లు, కార్లు అందజేసింది. ఇది ఐదో ఎడిషన్. హైదరాబాదుకు చెందిన నలుగురు ఉద్యోగులకు కూడా బహుమతులు వచ్చాయి. అందులో ఇద్దరు ఇళ్లు, ఇద్దరు కార్లు గెలుచుకున్నారు. ఈ ఏడాది హైదరాబాదుకు చెందిన బసవ రత్నవల్లి, ఏ రాకేశ్ ఒక్కొక్కరు ఒక్కో ఇంటిని, కందూరి పునగా వరాలీ, సల్వినేని రాజ్ కుమార్ కార్లు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాలిసీబజార్ జాయింట్ గ్రూప్ సీఈఓ సర్బవీర్ సింగ్ మాట్లాడుతూ 'జీతో అప్నా ఘర్' కేవలం ఒక పోటీ మాత్రమే కాదని. ఇది ప్రతిభను ప్రోత్సహించే ప్రత్యేక ప్రోగ్రామ్ అన్నారు. ఈ కార్యక్రమం మా ఉద్యోగుల్లో విశ్వాసాన్ని కలిగించిందన్నారు. ఇది ప్రతిభను ప్రోత్సహించడమే కాకుండా, పాలిసీబజార్ ప్రధాన లక్ష్యమైన 'హర్ ఫ్యామిలీ హోగి ఇన్సూర్డ్' ముందుకు తీసుకెళ్లేందుకు కీలకంగా మారిందన్నారు. పాలిసీబజార్ ప్రవేశపెట్టిన ఉద్యోగుల కేంద్రీకృత కార్యక్రమాలలో ఇది ఒకటన్నారు. ఉద్యోగులను మొదట ప్రాధాన్యంగా గుర్తించినప్పుడు, ఉద్యోగులు కూడా అంకితభావంతో పని చేస్తారన్నారు. 'జీతో అప్నా ఘర్' 5.0 గాలా నైట్ ఒక గొప్ప వేడుకగా జరిగింది. విజేతల ఎంపికను ప్రత్యేకంగా నిర్వహించిన 'స్పిన్ ది వీల్' కార్యక్రమంలో ప్రకటించారు. సీనియర్ లీడర్లు స్టేజిపైకి వచ్చి విజేతలను ప్రకటించినపుడు ప్రేక్షకుల్లో హర్షధ్వానాలు మిన్నంటాయి. ఈ సందర్భంగా గృహ విజేత దీపక్ గుప్తా మాట్లాడుతూ 'ప్రతి సంవత్సరం ఈ పోటీలలో అర్హత సాధించాను. ఇప్పుడు నాకు సొంత ఇల్లు వచ్చింది. దీంతో నా కల నెరవేరింది. నా కృషిని గుర్తించి, ప్రతిఫలం ఇచ్చిన పాలిసీబజార్‌కు ధన్యవాదాలు' అని తెలిపారు.

# 50 మంది బీపీఎల్ విద్యార్థులకు విక్రమ్ గౌడ్ 7 లక్షల ఆర్థిక సహాయం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : విక్రమ్ గౌడ్ నేతృత్వంలోని శ్రేష్ఠ్ ఫౌండేషన్ ద్వారా హైదరాబాద్‌లో 50కి పైగా బీపీఎల్ విద్యార్థులకు 7 లక్షల ఆర్థిక సహాయం అందించారు ఈ సహాయం స్కూల్, ఇంటర్, డిగ్రీ, ఇంజినీరింగ్ కోర్సుల్లో చదివే విద్యార్థుల ట్యూషన్ ఫీజులను పూర్తిగా లేదా పాక్షికంగా భరిస్తుంది ఐదుసార్లు ఎమ్మెల్యేగా మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా పని చేసిన ఎం. ముఖేష్ గౌడ్ కుమారుడు విక్రమ్ గౌడ్ గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఈ సహాయాన్ని పంపిణీ చేశారు గత మూడు సంవత్సరాలుగా బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్యలో ప్రోత్సాహం అందిస్తూ శ్రేష్ఠ్ ఫౌండేషన్ నిరంతరం పనిచేస్తుంది ప్రభుత్వ పథకాలున్నా బీపీఎల్ కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుని కొనసాగించలేకపోతున్నారు 2024లో హైదరాబాద్‌లో ఆదాయపరిమితి కుటుంబాలపై నిర్వహించిన సర్వేలో 27 శాతం మంది విద్యార్థులు గత సంవత్సరం స్కూల్ నుండి డ్రాప్ అవ్వగా 4 శాతం మంది అసలు స్కూల్‌లో చేరలేదు తెలంగాణలో యువత డ్రాప్‌ఔట్ రేటు జాతీయ సగటును రెట్టింపు చేసింది ముఖ్యంగా అమ్మాయిలకు పెళ్లిళ్లు, ఆర్థిక సమస్యలు, లింగపరమైన బందనలు కారణమై చదువు ఆగిపోతుంది ఈ సహాయం మిడాస్ హై స్కూల్, సుజాత హై స్కూల్, కృష్ణవేణి స్కూల్, ఇంటిగ్రల్ ఫౌండేషన్ స్కూల్, అవినాష్ కళాశాల కాచిగూడ, వనిత డిగ్రీ కాలేజ్, అన్వార్ ఉల్ ఉలూమ్ డిగ్రీ కళాశాల వంటి విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు లభించింది వీరిలో మహ్మద్ ఇక్బాల్ అనే విద్యార్థి 10వ తరగతిలో 9.9 జిపిఎ, ఇంటర్‌లో 9.7 జిపిఏ సాధించి పూర్తిగా శ్రేష్ఠ్ ఫౌండేషన్ మద్దతుతో ఇంజినీరింగ్ చదువుతున్నాడు మరో విజయకథగా సనా ఫాతిమా గుర్తించబడ్డారు ఆమె పూర్తిగా ఫౌండేషన్ మద్దతుతో తన విద్యను కొనసాగించి ఇటీవల ఫైనాన్స్‌లో ఎంబిఏ పూర్తి చేశారు బీపీఎల్ కుటుంబాల్లో ఇది అరుదైన విజయం శ్రేష్ఠ్ ఫౌండేషన్ విద్యకు తోడు వైద్యం, బడుగు వర్గాల అమ్మాయిల వివాహాలు, యువతకు క్రీడల్లో ప్రోత్సాహం వంటి అంశాల్లోనూ నేరుగా ఆర్థిక సహాయం అందిస్తోంది గత మూడేళ్లలో వందలాది విద్యార్థులు ఈ ఫౌండేషన్ సహాయంతో చదువులు కొనసాగించారు ముఖ్యంగా ఈ ఏడాది లబ్ధిదారుల్లో 35 శాతం మంది అమ్మాయిలు ఉండటం విశేషం స్థానిక సమాజాల్లో అమ్మాయిల చదువుకు ప్రాధాన్యత కల్పించడంలో విక్రమ్ గౌడ్ చేసిన కృషి స్పష్టమవుతోంది "అసలు మార్పు కావాలంటే మూలాల దగ్గర నుంచే మొదలవ్వాలి అది విద్యతోనే సాధ్యమవుతుంది ఒక్క పిల్లవాడు కూడా ఫీజులు ఇవ్వలేక చదువు మానకూడదు ఇది ప్రభుత్వ బాధ్యత లేకపోతే మనం ప్రజాప్రతినిధులుగా ముందుకు వచ్చి సహాయం చేయాలి నేను హామీలు ఇవ్వడానికి ఇక్కడ లేను నేనొచ్చింది ఫలితాలు చూపించడానికి అవసరమైతే అందరికీ అండగా ఉండేందుకు," అని విక్రమ్ గౌడ్ సభలో తెలిపారు ఈ కార్యక్రమం వచ్చే విద్యా సంవత్సరంలో మరింత విస్తరించి ముఖ్యంగా అమ్మాయిలను స్కూల్‌కి పంపడంలో వెనుకబడిన కుటుంబాలను చేరదీసేందుకు చురుకైన సంప్రదింపులు జరపాలని నిర్ణయించారు ఈ ఫౌండేషన్ అందిస్తున్న నిరంతర సహకారం వల్ల చదువులు ఆపాల్సిన పరిస్థితుల్లో ఉన్న విద్యార్థులకు నూతన ఆశలు, భవిష్యత్తు పట్ల నమ్మకం కలుగుతున్నాయి.

# మిలియన్ల మంది కస్టమర్లలో ప్రతి ఒక్కరికీ అందేలా ఎయిర్‌టెల్ పెర్‌ప్లెక్సిటీ ప్రోతో భాగస్వామ్యం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారతీ ఎయిర్ టెల్ తన 360 మిలియన్ల కస్టమర్లకు 12 నెలల పెర్ప్లెక్సిటీ ప్రో సబ్స్క్రిప్షన్ ను ఉచితంగా అందించేందుకు భారతీ ఎయిర్ టెల్ ఈ భాగస్వామ్యం కుదుర్చుకుంది. పెర్ప్లెక్సిటీ అనేది ఏఐ ఆధారిత సెర్చ్ అండ్ ఆన్సర్ ఇంజిన్, ఇది యూజర్ లు మాట్లాడే భాషలో రియల్ టైమ్ లో, ఖచ్చితమైన మరియు లోతుగా పరిశోధించిన సమాధానాలను అందిస్తుంది. ఇది కస్టమర్ యొక్క సెర్చ్ వెబ్ పేజీల జాబితా నుండి సులభంగా చదవగలిగే సమాధానాన్ని, అందిస్తుంది, రూ.17,000 విలువైన ఈ ప్రో సబ్స్క్రిప్షన్ ఇప్పుడు ఎయిర్ టెల్ కస్టమర్లందరికీ (మొబైల్, వైఫై, డీటీహెచ్) ఒక ఏడాది పాటు ఉచితంగా లభిస్తుంది. ఈ భాగస్వామ్యం గురించి భారతీ ఎయిర్ టెల్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గోపాల్ విట్టల్ గారు మాట్లాడుతూ, "ఎయిర్ టెల్ యూజర్ ల కోసం ప్రత్యేకంగా తమ అత్యాధునిక ఏఐ సామర్థ్యాలను తీసుకువస్తూ ద్వారా పెర్ప్లెక్సిటీ తో గేమ్ ఛేంజింగ్ భాగస్వామ్యాన్ని ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ సహకారం మిలియన్ల మంది వినియోగదారులకు శక్తివంతమైన మరియు రియల్-టైమ్ నాలెడ్జ్ టూల్ ని వారి చేతివేళ్ల అందుబాటులోకి తీసుకువస్తుంది, ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా వస్తుంది.




అరవింద్ శ్రీనివాస్ - కో ఫౌండర్, సిఇఒ - పెర్ప్లెక్సిటీ " ఈ భాగస్వామ్యం భారతదేశంలోని ఎక్కువ మందికి ఖచ్చితమైన, నమ్మదగిన మరియు ప్రొఫెషనల్-గ్రేడ్ ఏఐని అందుబాటులోకి తీసుకురావడానికి ఒక ఉత్తేజకరమైన మార్గం- ఒక విద్యార్థి, వర్కింగ్ ప్రొఫెషనల్ లేదా ఇంటిని నిర్వహించడం. పెర్ప్లెక్సిటీ ప్రోతో, యూజర్లు సమాచారాన్ని కనుగొనడానికి, నేర్చుకోవడానికి మరియు మరింత పొందడానికి తెలివైన, సులభమైన మార్గాన్ని పొందుతారు.

# లులు మాల్‌లో రోబోటిక్ యాక్టివిటీస్

## ఈ నెల 21 వరకు కొనసాగింపు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదరాబాద్ లులు మాల్ లో రోబోటిక్ యాక్టివిటీస్ ప్రారంభమయ్యాయి. లులు రోబోవర్స్-2025 పేరిట నిర్వహిస్తున్న ఈ యాక్టివిటీ.. ఈ నెల 21వ తేదీ వరకు 5 రోజుల పాటు జరుగుతుందని రీజినల్ డైరెక్టర్ అబ్దుల్ ఖాదీర్ షేక్ అన్నారు. ఈ ప్రదర్శనలో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ఎక్స్ పీరియెన్స్ జోన్, వర్చువల్ రియాలిటీ, హెలోగ్రామ్ డిస్ ప్లే, 3డీ ప్రింటింగ్ ల్యాబ్, హ్యూమనాయిడ్ రోబో, ఇంటరాక్టివ్ ఫ్లోర్ టైల్స్ తదితర యాక్టివిటీస్ అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు.

మాల్ కి వచ్చే సందర్శకులు వీటన్నింటిని ఉచితంగా ఎక్స్ పీరియెన్స్ చేయవచ్చని రీజినల్ మేనేజర్ మహ్మద్ షరీఫ్, మాల్ మేనేజర్ ఎడిల్ అరసన్ లు పేర్కొన్నారు. చిన్నపిల్లలకు ఈ యాక్టివిటీస్ బాగా ఉపయోగపడతాయని చెప్పారు. పాఠశాలల తరఫున సైతం విద్యార్థులను తీసుకురావచ్చని వివరించారు. ఐపీఎల్ సమయంలో బాగా ఫేమస్ అయిన రోబోట్ డాగ్ "చంపక్" సైతం ఉంది. అచ్చం జంతువులా నాలుగు కాళ్లలో ఉండే ఈ రోబో.. ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. మాల్ కి వచ్చే సందర్శకులు చంపక్ రోబోట్ తో ఫొటోలు, వీడియోలు తీసుకుంటూ ఆనందిస్తున్నారు.

# బోనాలు తెలంగాణ సంస్కృతిక వైభవ ప్రతీకలు - డా. సత్యం శ్రీరంగం.



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి అని - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. ఆషాడమాస బోనాల ఉత్సవాలు పురస్కరించుకొని మూసాపేట్ లోని శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ, పోచమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ చైర్మన్ ఆర్కె ఎల్లేష్ యాదవ్

ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గ్రామ దేవతలకు బోనాలు సమర్పించడం దేశంలోనే మనదైన ప్రత్యేకత అని అన్నారు. బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందడం వందల ఏండ్ల నుండి వస్తున్న సంస్కృతిక సంప్రదాయ పరంపర భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని అన్నారు. అమ్మవారి చల్లని దీవెనలతో రాష్టంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరనన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, గాజుల మహేష్ గౌడ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు జోజోమ్మ, ఐఎన్ టియూసి అధ్యక్షులు నరసింహ యాదవ్, తూము మనోజ్, తూము శైలేష్, రాము, టీంకు, తోట రాజు, సప్పిడి భాస్కర్, మల్లేష్ యాదవ్, సప్పిడి వినీత్, కర్రెమ్మ, సప్పిడి జగన్, వినోద్, సంతోష్, అఖిలేష్, శ్రీను, ఆలయకమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిజెపి వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడుగా కాటం క్రాంతిగౌడ్

## నియామక పత్రం అందజేసిన వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారతీయ జనతా పార్టీ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడుగా పార్టీ సీనియర్ నాయకుడు కాటం క్రాంతి గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేస్తు నియామక పత్రం అందజేశారు. విధ్యార్ధి దశ నుంచే జాతీయ భావాలతో ఎబివిపిలో పని చేసి కళాశాల అధ్యక్షునిగా తదనంతరం బాగ్ ప్రముఖ్‌గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా విధ్యార్ధి పరిషత్‌లో పని చేసిన అనుభవం, అంకిత భావంతో పార్టీ కోసం పని చేసే క్రియా శీలక కార్యకర్తగా, బిజెవైఎంలో ఎల్బీనగర్ యువ మోర్చా ఇన్‌చార్జ్‌గా అనుబవం, ఓబిసి మోర్చా లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా పని చేసిన కాటం క్రాంతిగౌడ్ పార్టీ వనస్థలిపురం డివిజన్ ప్రధాన కార్యదర్శిగా పని చేసిన సుధీర్ఘ అనుభవం కల్గిన కాటంకు డివిజన్ అధ్యక్షునిగా నియమించడం పట్ల పార్టీ నాయకులు అంతా హర్సం వ్యక్తం చేస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాటం క్రాంతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ డివిజన్ అధ్యక్షునిగా నియమించినందుకు మరింత అంకిత భావంతో పని చేస్తు పార్టీ పటిష్టానికి కృషి చేస్తానని అందే సందర్భంగా డివిజన్‌లో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్నికల ప్రభరి సుభాష్‌చందర్ జి, సామ రంగారెడ్డి, కోర్ కమిటి సభ్యులు కొత్త రవీందర్‌గౌడ్, వంగా మధు సూదన్‌రెడ్డి, క ళ్లెం రవీందర్‌గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డిలకు ఈ సందర్భంగా కాటం కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ది పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

## బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని చేసిన పనులు నాలుగు కాలాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్‌నగర్ ఎస్సీ స్మశాన వాటికను 26 లక్షల రూపాయల నిదులతో అభివృద్ధి చేస్తున్న సందర్భంగా ప్రారంభమైన పనులను గురువారం కార్పోరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేయించినందుకు గ్రామ సభ్యులు కార్పోరేటర్ కు కృతజ్ఞతలు తెలిపారు. బస్తీలో నూతన ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సంక్షేమ సంఘం భవనం నిర్మించాలని కార్పోరేటర్‌ను కోరుతు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సాహెబ్‌నగర్ గ్రామ సభ్యులు బాబయ్య, అంజయ్య, శేఖర్, రాజ, దేవరాజు, బలరాం, సుధాకర్, రమేష్, రాజు, మధు, సంజీవ, స్వామి, శ్రీనివాస్, చిరంజీవి, కుమార్, నివాస్, మధు, భాను, హరికృష్ణ, మహేష్, దుర్గాప్రసాద్, శివకుమార్, వికాస్, పరమేష్, యశ్వంత్, లోకేష్, మహిళా సభ్యులు లక్ష్మమ్మ, జయమ్మ, రజిత, శోభ, అనిత, అమృత, స్వప్న, నవనీత, జ్యోతి, రేణుక, బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూలై 20న శ్రీ దుర్గా పోచమ్మ అమ్మ వారి బోనాల ఉత్సవం

## ముద్దగౌని శేఖర్‌గౌడ్ స్వగృహం నుండి పలహారపు బండి ఊరేగింపు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ శ్రీ దుర్గా పోచమ్మ గుడి చౌరస్తా లో నెలకొన్న శ్రీ దుర్గా పోచమ్మ దేవాలయం అమ్మ వారి బోనాల ఉత్సవం ఈనెల 20వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ ముద్దగౌని శేఖర్‌గౌడ్ తెలిపారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ చైర్మన్ ముద్దగౌని శేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కారింగి ప్రభాకర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు భీరం శ్రీధర్, యం. రామక్రిష్ణగౌడ్ లు ఉత్సవ వివరాలను వెల్లడించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రజలు జరుపుకుంటారని అందులో భాగంగానే ఈనెల 20వ తేదీన శ్రీ దుర్గా పోచమ్మ అమ్మ వారి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఆదివారం ఉదయం 5 గంటలకు అభిషేకం, మధ్యాహ్నం 12 గంటలకు మహానైవేద్యం, మహా మంగళహారతి, తీర్ధప్రసాద వితరణ, రాత్రి 9.30 గంటలకు బలిహరణ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటి చైర్మన్ ముద్దగౌని శేఖర్‌గౌడ్ స్వగృహం సాహెబ్‌నగర్ నుండి పలహారపు బండి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు యం. సాంబశివుడుగౌడ్ ఆధ్వర్యంలో జరిగే ఈ పలహారపు బండి ఊరేగింపు కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుందని భక్తులు, కాలనీల వాసులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

# ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో నెలకొన్న ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, అభివృద్ధి పనులు చేపడతామని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం దూలపల్లి లోని పలు కాలనీలు, కొంపల్లి ఊరచెరువును కాలినడకన సందర్శించి అక్కడి ప్రజతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా జిమ్మి దేవేందర్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పాల్గోని అభివృద్ధి పనులను కొంపల్లి మున్సిపాలిటీ ప్రజలకు తెలియజేసారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి బిటి రోడ్లు, సిసి రోడ్లు, డ్రైనేజీ, చెరువు సుందరికరణ, మౌలిక సదుపాయలకు 12 కోట్ల 28 లక్షలు మంజూరు చేపించడం జరిగిందన్నారు. కొంపల్లి మున్సిపాలిటీ ప్రజల తరుపున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనుల కొరకు విడుదలైన నిధుల గురించి వివరాలు తెలియజేశారు. రూ. 70 లక్షలతో పిఎంఆర్ ఎన్‌క్లేవ్ (నియోలజీస్) నుండి దుర్గా నర్సరీ గార్డెన్స్ ద్వారా చావల వరకు 600ఎం ఎం డయా ఆర్సీసీ పైప్‌లైన్, కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.1లోని రాఘవల్ వేర్ హౌసింగ్ ఎదురుగా (ఓపెన్ లేఅవుట్) నుండి పామ్ మెడోస్ గేట్ వరకు ఇన్నోవేటివ్ స్పేస్‌లను క్రాఫ్టింగ్ కొరకు, రూ. కోటి 50 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.1లో పామ్ మెడోస్ గేట్ నుండి శాంతి నగర్ కాలనీ మీదుగా స్ప్లెండిడ్ అపర్ణ పామ్ అవెన్యూ, సహజ సెరీన్ అపార్ట్‌మెంట్ నుంచి పట్టన ప్రకృతి వనము మీదుగా అపర్ణ సెప్టిక్ ట్యాంక్ వరకు 600ఎం ఎం డయా ఆర్సీసీ పైప్‌లైన్ కొరకు, రూ.45 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.1లోని సర్వీస్ రోడ్ వద్ద మికాసా స్టెర్లింగ్ రోడ్డు ద్వారా నోముల నిర్వాణ ద్వారా అపర్ణ పామ్ వరకు ఎస్ డబ్ల్యూ జి పైప్‌లైన్ కొరకు, రూ.43 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.06లో అను ఫర్నిచర్ షాపు నుండి లక్కీ టెంట్ హౌస్ వరకు సీసీ రోడ్డు కొరకు, రూ. 5 కోట్లతో కొంపల్లి మున్సిపాలిటీలోని వార్డు నెం.1లోని ఊర చెరువు కట్టను సుందరీకరణ కొరకు, రూ.35 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.08లో శ్రీ వేద నిలయం నుండి బాలాజీ విల్లాస్ వయా సాయి హంస నిలయం వరకు వైష్ణో ఎన్‌క్లేవ్‌కు చేరుకునే రోడ్డు కొరకు, కొంపల్లి మున్సిపాలిటీలో వార్డు నెం.08లో నారాయణ స్కూల్ ద్వారా ఎస్ వి రెసిడెన్సీని ఎస్విసి బృందావన్ హైట్స్ వరకు మంజూరైంది. రూ.3 కోట్లతో కొంపల్లి మున్సిపాలిటీలోని పారిశ్రామిక ప్రాంతంలో దూలపల్లి ఎన్టీఆర్ విగ్రహం జంక్షన్ నుండి ధనరేఖ నిలయం వరకు బీటీ రోడ్డు కొరకు, రూ.50 లక్షలతో కొంపల్లి మున్సిపాలిటీ వార్డు నెం.08లో సంజీవని మెడికల్ షాప్ నుండి విభ్రాంత్ విద్యుత్ అపార్ట్‌మెంట్ నుండి దుర్గా ఎన్‌క్లేవ్ వరకు సిసి రోడ్డుకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు కాందడి సుదర్శన్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, కౌన్సిలర్ బి.శివ కుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, కావాలి శివాజీ, అంజి ముదిరాజ్, షేక్ ఇబ్రహీం, జయాభేరి గోపాలరెడ్డి, అశోక్ రెడ్డి, పూర్ణచంద్ర రావు, నవీన్ ముదిరాజ్, రాము గౌడ్, రాజేష్ గౌడ్, సాయి యాదవ్, నాగరాజు యాదవ్, డప్పు నరేందర్, కుట శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, చందర్ నాయక్, విజయ్ నాయక్, రాజశేఖర్ కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు ఆస్పత్రిలో నీటి సమస్య






హయత్ నగర్, మేజర్ న్యూస్ః మండల కేంద్రంలోని హయత్ నగర్ ప్రభుత్వ దవాఖానలో నీటి సమస్య ఏర్పడింది. ఆస్పత్రిలోని బోరుమోటర్ రిపేర్‌కు వచ్చి రోజులు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆస్పత్రికి వచ్చిన రోగులు, సహాయకులు, హాస్పత్రి అవసరాలకు కూడా ఇబ్బందిగా మారింది. ఇదే విషయమై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆస్పత్రిలో బోరుమోటారు రిపేర్ చేయించాలని రోగులు, ప్రజలు కోరుతున్నారు.

# పేద ప్రజల వైద్యానికి భరోసా

### -ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



అమీర్ పేట,మేజర్ న్యూస్:పేదల ప్రజలు వైద్యం చేయించుకోవడానికి తాను భరోసానిస్తానని మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్న అమీర్ పేట డివిజన్ వాసి ఉరాది లక్ష్మికి సీఎంఆర్‌ఎఫ్ నుంచి రూ.2లక్షలను ఆయన మంజూరు చేయించారు.అందుకు సంబంధించిన ఎల్‌ఓసీని బాధితురాలి కుమార్తెకు గురువారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖరీదైన వైద్యం పేదలకు అందుబాటులోకి తీసుకురావడానికి గత ప్రభుత్వం ఎన్నో హాస్పిటళ్ళను నిర్మించిందన్నారు.అంతేకాకుండా సీఎంఆర్‌ఎఫ్ ద్వారా లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించిందన్నారు.నేటికి కూడా నియోజకవర్గంలోని పేదలు మెరుగైన వైద్యం పొందడానికి సీఎంఆర్‌ఎఫ్ నిధులను మంజూరు చేయిస్తూ వారి వైద్యానికి భరోసా కల్పిస్తున్నాని తెలిపారు.నియోజకవర్గంలోని ప్రతి పేదవారికి తాను అండగా ఉంటానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆమీర్ పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,సనత్ నగర్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మి,అమీర్ పేట బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు హన్మంతరావు,నాయకులు అశోక్ యాదవ్,నామన సంతోష్ కుమార్,కూతురు నర్సింహ,బలరాం తదితరులున్నారు.

# తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు పెద్ద పీట

## రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, గడ్డం వివేక్ వెంకట్ స్వామి







రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 17 : తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు కళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి అన్నారు. "కళాకృతి నృత్యాలయ ", "ది డాన్స్ ఇండియా" మేగజైన్ సంయుక్త ఆధ్వర్యంలో యాదాద్రి నేషనల్ డాన్స్ ఫెస్టివల్ రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి పాల్గొని
సురవరం ప్రతాపరెడ్డి విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్, నిత్యానంద రావు
తెలుగు విశ్వవిద్యాలయం డాన్స్ విభాగాధిపతి డా. రత్నశ్రీ , ఇండియా టీవీ సీఈఓ మహ్మద్ రఫీ, కళాకృతీ నృత్యాలయ వ్యవస్థాపకురాలు, యాదాద్రి ఫెస్టివల్ డైరెక్టర్ భారతితో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ శాస్త్రీయ నృత్య కళల వైభవాన్ని ప్రపంచానికి తెలియజేయాలని సూచించారు. కళాకారులు ఎంతో అద్భుతంగా తమ ప్రదర్శనలు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అనంతరం ప్రతిష్టాత్మక యాదాద్రి నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు ను న్యూఢిల్లీకి చెందిన ప్రముఖ కథక్ నాట్య గురువు రాజేంద్ర గంగాని ప్రధానం చేశారు. ఈ సందర్భంగా చెన్నైకి చెందిన భారతనాట్యం కళాకారిణి కుమారి నిశ్రేయ వరలక్ష్మి, ఆరాధన నృత్య గురుకుల్ (జుగల్‌బంది) పశ్చిమ బెంగాల్‌కు చెందిన పరమిత ముఖర్జీ , యాదాద్రి యువ పురస్కారాలను ప్రదానం చేశారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

## సౌత్ ఇండియా షాపింగ్ మాల్‌లో... బ్లాక్‌బస్టర్ కిలో సేల్ ఆషాఢం అమ్మకాలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: భారత సంస్కృతిలో ఆషాఢమాసం ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకుని దక్షిణాది రాష్ట్రాల సంప్రదాయాలకు పెద్ద పీట వేసే సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారు లి'షాపింగ్ కిలోల్లో... సంతోషం టన్నుల్లోలి క్యాప్షన్‌తో ఆకర్షణీయమైన పథకాన్ని ప్రకటించి విస్తృతంగా ప్రచారం చేశారు. ఇందులో భాగంగా కంచిపట్టు చీరలపై అందిస్తున్న '1 కేజీ చీరల కొనుగోలుపై 1 కేజీ చీరలు ఉచితం' పథకం ఆషాఢమాస కొనుగోలు ప్రియుల్ని విశేషంగా ఆకర్షిస్తోంది. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వారి మరికొన్ని అద్భుతమైన ఆఫర్లు: అన్ని రకాల వస్త్రాలపై, సరికొత్త స్టాకుతో 66% వరకు తగ్గింపు

కలంకారీ పట్టుచీర కొనుగోలుపై 2వ చీర రూ.49లు మాత్రమే (రూ.4,995ల విలువ గల)

అన్ని రకాల లేడీస్ వేర్, మెన్స్ వేర్, కిడ్స్ వేర్‌పై ఆకర్షణీయమైన ఆఫర్లు

బంగారు ఆభరణాలపై ఈ ఆషాఢంలో ఎవ్వరూ ఇవ్వలేని, మరెప్పుడూ రాని సువర్ణావకాశం

ప్రతి గ్రాము బంగారు ఆభరణాల కొనుగోలుపై 2 గ్రా. వెండి ఉచితం

కేజీ వెండి వస్తువుల కొనుగోలుపై – ఫ్లాట్ రూ.5,000లు తగ్గింపు

డైమండ్ ఆభరణాలపై రూ.49,990/- సిటి

వివి % 5% నుండి ప్రారంభం సౌత్ ఇండియా షాపింగ్ మాల్ షోరూమ్‌లకు పెద్ద సంఖ్యలో విచ్చేస్తున్న కొనుగోలుదారులు వివిధ కేటగిరీలకు చెందిన, వివిధ ధరల్లో అందుబాటులో ఉన్న రకరకాల పట్టు చీరలను పవిత్ర ఆషాఢ పర్వదినాల సందర్భంగా కొనుగోలు చేస్తున్నారు. తమ పథకం విశేష ఆదరణ పొందినందుకు హర్షాన్ని తెలియజేస్తూ, విజయవంతం చేసిన తమ కస్టమర్లకు సౌత్ ఇండియా షాపింగ్ మాల్ అధినేతలులి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## గ్రేటర్ హైదరాబాద్ స్కూల్స్ ఛాంపియన్స్ 2025

**బాల్ త్రో గేమ్‌లో మొదటి స్థానంలో నిలిచి అవార్డును అందుకున్న మాన్విత**




హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఈ నెల 12న జింఖానా గ్రౌండ్స్‌లో క్రీడా పోటీలు నిర్వహించిన రంగారెడ్డి డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ అసోసియేషన్. వివిధ పోటీలలో పాల్గొన్న చిన్నారులు. బాల్ త్రో గేమ్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన 8 ఏళ్ల చిన్నారి సిఎస్ఎన్ఎస్ మాన్విత. ఆమె సికింద్రాబాద్‌లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్‌లో చదువుకుంటుంది.

## ఆషాఢ మాసాన్ని ఆనందమయం చేస్తున్న ఆర్.ఎస్. బ్రదర్స్ సూపర్ ఆషాఢం కేజీ సేల్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: కొనుగోలుదారుల అభిరుచులను అంచనా వేసి, వారికి అనుగుణమైన అమ్మకాల పథకాలను ప్రకటించి, ప్రచారం చేయటంలో ఆర్.ఎస్. బ్రదర్స్ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. తెలుగు రాష్ట్రాల్లో ఆషాఢమాస ప్రత్యేకతను గుర్తించి... మహిళలు, పురుషులు, పిల్లలకు సంబంధించిన అనేక లక్షల వెరైటీ వస్త్రాలను 'సూపర్ ఆషాఢం కేజీ సేల్' క్యాప్షన్‌తో అన్ని రకాల వస్త్రాలపై 70 శాతం వరకు తగ్గింపు ధరలకు విక్రయిస్తోంది.

ఆర్.ఎస్. బ్రదర్స్ వారి మరికొన్ని అద్భుతమైన ఆఫర్లు:–

అలంకారీ ప్రింట్ శారీ కొనుగోలుపై 2వ చీర రూ.39లు మాత్రమే (రూ.3,695ల విలువ గల) అన్ని రకాల లేడీస్ వేర్, మెన్స్ వేర్, కిడ్స్ వేర్ పై ఆకర్షణీయమైన ఆఫర్లు సూపర్ ఆషాఢం బంగారు ఆఫర్లు:– ప్రతి 22/జు బంగారు ఆభరణాల కొనుగోలుపై గ్రాముకి ఫ్లాట్ రూ.200 ల తగ్గింపు మీ పాత బంగారం ఎక్స్‌ఛేంజ్‌పై గ్రాముకి రూ.100 లు అదనంగా పొందండి

కేజీ వెండి వస్తువుల కొనుగోలుపై – ఫ్లాట్ రూ.5,000లు తగ్గింపు




'నాణ్యతకు నాణ్యత... తగ్గింపు ధరకు తగ్గింపు ధర'లు విశేషంగా ఆకర్షించడంతో, ఆర్.ఎస్. బ్రదర్స్ వారి షోరూమ్స్ కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. తమ పథకం అఖండ విజయం సాధించడం పట్ల సంస్థ అధినేతలు పత్రికా ప్రకటన ద్వారా హర్షాన్ని వ్యక్తం చేస్తూ, కస్టమర్ దేవుళ్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## ఆలయానికి విరాళం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్ట కాలనీ పోచమ్మ తల్లి ఆలయాన్ని గురువారం బీఆర్ఎస్ మన్సూరాబాద్ యూత్ లీడర్ జక్కిడి రఘువీర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం తనవంతు సహకారంగా రూ.20 వేలను విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెరిటేజ్ ఫుడ్స్‌కు చరిత్రలోనే గరిష్ఠ త్రైమాసిక ఆదాయం

కొండాపూర్ మేజర్ న్యూస్: ప్రామాణిక పాల ఉత్పత్తుల సరఫరాలో దేశమంతటా పేరొందిన హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ సంస్థ 2025 జూన్ 30తో ముగిసిన తొలి త్రైమాసికంలో చరిత్రలోనే అత్యధిక ఆదాయమైన 11,368 మిలియన్లను సాధించి తన సామర్థ్యాన్ని మరోసారి చాటుకుంది. గత ఏడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే కంపెనీ ఆదాయంలో 10 శాతం వృద్ధి నమోదైంది. అయితే అసాధారణ వర్షాల కారణంగా విలువ ఆధారిత ఉత్పత్తుల (వీఏపీ) డిమాండ్ తాత్కాలికంగా తగ్గినా, జూన్ నాటికి తిరిగి పుంజుకొని 5.5 శాతం వృద్ధిని నమోదు చేసింది.వివరాల్లోకి వెళ్తే మే, ఏప్రిల్ నెలల్లో చోటుచేసుకున్న అవకలమైన వర్షాల ప్రభావంతో పెరుగు, మజ్జిగ, ఫ్లేవర్డ్ మిల్క్, ఐస్‌క్రీమ్ వంటి వీఏపీ ఉత్పత్తుల ఆదాయం తాత్కాలికంగా తగ్గి వాటి వాటా మొత్తం ఆదాయంలో 36.1 శాతం కి తగ్గింది. అయినా సరే, మే చివరినాటికి పరిస్థితి సాధారణ స్థితికి చేరడంతో జూన్‌లో తిరిగి వృద్ధి కనిపించింది. గీ మరియు వెన్న వంటి ఉత్పత్తులను కలిపి చూస్తే, వీఏపీ ఆదాయం 4,540 మిలియన్లకు చేరి 7.4 శాతం వృద్ధిని సాధించింది. అంతేకాక, పాల సేకరణ కూడా శాంతంగా వృద్ధి చెందుతోంది. గత త్రైమాసికంతో పోలిస్తే 9.9% వృద్ధితో రోజుకు సగటు 17.8 లక్షల లీటర్ల పాలను సేకరించగలిగింది. పాల సేకరణ ధర రూ.43.3/లీటర్‌గా నమోదు కాగా, విక్రయ ధర కూడా పెరిగి 56.4 లీటర్‌గా ఉండటంతో ఆదాయ మార్జిన్‌ను కొంతవరకైనా నిలబెట్టగలిగింది.అంతేగాక, హెరిటేజ్ న్యూట్రివెట్ లిమిటెడ్ అనే అనుబంధ సంస్థ ఆదాయంలో 26 శాతం వృద్ధితో 533 మిలియన్లను సాధించింది. పన్ను ముందు లాభం అయితే ఏకంగా 130 శాతం పెరిగి 67 మిలియన్లను తాకింది. మరోవైపు కంపెనీ బోర్డు, ద్రవ దహన ఉత్పత్తుల సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా అదనంగా 44.4 శాతం వాటాను కొనుగోలు చేసి, మొత్తం వాటాను 94.4 శాతం కు పెంచింది. ఇదివరకు ప్రకటించిన కొత్త ఐస్‌క్రీం తయారీ ప్లాంట్‌తో పాటు వీఏపీ విభాగంలో పెట్టుబడులు కంపెనీ భవిష్యత్ ప్రగతికి బలాన్ని ఇస్తాయని అంచనా. అయితే వ్యయభారం పెరగడం, రా మిల్క్ ధరలు 4.74 శాతం పెరగడం, ఉత్పత్తుల కలయిక మారడంతో మార్జిన్‌పై ఒత్తిడి కనిపించింది. రూ.739 మిలియన్లకు పరిమితమై, గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 21 శాతం%ఎ%తగ్గింది. నికర లాభం కూడా 31 శాతం తగ్గి 405 మిలియన్లుగా నమోదైంది. నూతన వృద్ధి వ్యూహాలలో భాగంగా, హెరిటేజ్ లివో పేరుతో 'హెల్తీ లివింగ్' కాంపైన్‌ను ప్రారంభించిన సంస్థ, విటమిన్లతో సమృద్ధిగా ఉండే ఫ్లేవర్డ్ మిల్క్, ప్రోటీన్ యోగర్ట్ లాంటి ఆరోగ్య ఆధారిత ఉత్పత్తులపై దృష్టి సారించింది. మార్కెటింగ్ పరంగా కూడా టీవీ సీ, డిజిటల్, ఆన్‌గ్రౌండ్ ప్రచారాలతో వినియోగదారులలో బ్రాండ్ స్థాయిని మరింత బలపరిచే ప్రయత్నం చేసింది. అంతిమంగా, సంస్థను 'ఇండియా బెస్ట్ వర్క్‌ప్లేస్ ఇన్ ఎఫ్ఎంసీజీ'గా గుర్తించిన సంస్థ ప్రశంసించడమూ గమనించదగిన విషయం. ఈ త్రైమాసిక ఫలితాలపై స్పందించిన హెరిటేజ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మణి నారా "కష్టకాల వాతావరణం మధ్యా కంపెనీ 10 శాతం ఆదాయ వృద్ధిని నమోదు చేయడం, మా బ్రాండ్ బలం, రైతుల సహకారం, సరఫరా శ్రేణుల సమర్థతకు నిదర్శనం. జూన్‌లో పునరుత్థానం స్పష్టంగా కనిపించింది. మా వృద్ధి ప్రణాళికలు, వినూత్న ఆవిష్కరణలు ముందున్న కాలాల్లో మరింత ఫలితాలిచ్చేలా ఉన్నాయి" అని పేర్కొన్నారు.

## బోనాల పండుగపై సమీక్ష



హయత్ నగర్, మేజర్ న్యూస్: బోనాల పండుగ నిర్వాహణకు మన్సూరాబాద్ డివిజన్ లో ప్రముఖ దేవాలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని సరూర్ నగర్, హయత్ నగర్ సర్కిల్ ఆఫీస్‌లో డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ అధ్యక్షతన అన్ని శాఖల అధికారులు, సర్కిల్ కు సంబంధించిన వివిధ డివిజన్ల కార్పొరేటర్లతో కలిసి నిర్వహించిన సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జీహెచ్ ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు. బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని ఆలయాల వద్ద తగిన మౌలిక సదుపాయాలు, రోడ్లు, డ్రైనేజ్, వెలుతురు, తాగునీటి ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, వర్షాకాలం దృష్ట్యా డివిజన్ లో ముందస్తు ప్రణాళికలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు చింతల అరుణ సురేందర్ యాదవ్, కళ్లెం నవజీవన్ రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీతో పిల్లల భవితకు పునాది : చలసాని భారతి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లల భవిష్యత్‌కు పునాది అని, అంగన్‌వాడీ ద్వారానే పేద పిల్లలకు పౌష్టికాహారం, విద్య, భద్రత ఉంటుందని చలసాని భారతి అన్నారు. గురువారం ప్రగతి నగర్ లోని రాజీవ్ గృహకల్ప వద్ద ఉన్న అంగన్వాడీ పాఠశాలలో ఆదర్శ మహిళా సంక్షేమ సంఘం సభ్యులు పిల్లలకు స్వీట్లు, హాట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏ డబ్ల్యు డబ్ల్యు ఏ వ్యవస్థాపక అధ్యక్షురాలు చలసాని భారతి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని, మనం వారికి మంచి విద్య, ఆహారం అందించాలన్నారు. మన సంస్కృతిని కూడా నేర్పించాలని, ప్రతి పౌరుడికి భవిష్యత్ తరాలకు మంచి జీవితాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతి, జనరల్ సెక్రటరీ గూడూరు శ్రీలత, జాయింట్ సెక్రటరీ పద్మకాంతి, ఈసీ సభ్యులు సుజాత, నాగలక్ష్మి, ఫణి తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శుక్రవారం
18 జూలై 2025

# రూ. 78 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సఫ్దార్‌నగర్, ఈ బ్లాక్‌లో సుమారు రూ 78 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ సబిహాబేగం, మేడ్చల్‌జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గౌసుద్దీన్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చాలా కాలంగా సీసీరోడ్లు, భూగర్భ డ్రైనేజీ, తాగునీటి వసతి లేకుండా ఇబ్బందులు పడుతున్నారని తెలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకునివెళ్లి వారి సహాయ సహకారంతో తక్షణమే నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు ప్రారంభించామని తెలిపారు. తొందరలోనే ఈ బ్లాక్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఎఇ రంజిత్, వర్కుఇనస్పెక్టర్ వినాయకరావు, డివిజన్ కో–ఆర్డినేటర్ వీరారెడ్డి, కృష్ణమరాజు, శంకర్, అబ్దుల్ సలీం, షేక్ రఫీక్, విక్రం, అక్బర్, కృష్ణ, జోగారావు, లోకేశ్, వెంకటరమణ, అజీమ్, సాయి తులసీ, రాము యాదవ్, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# జాంబాగ్ ప్రధాన రోడ్డువద్ద నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో వాహనాలను పరిశీలిస్తున్న నగర ట్రాఫిక్ డి.సి.పి.ఎస్. శ్రీనివాస్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్,నగర ట్రాఫిక్ అదనపు కమీషనర్ డేవీస్ జోయల్‌ల ఆదేశాలమేరకు గురువారం,సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్. రాంబాబు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర ట్రాఫిక్ డి.సి.పి. ఎస్.శ్రీనివాస్,అదనపు డి.సి.పి.రాములు విచ్చేసి,వాహనాదారులను ప్రత్యేకంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఐదుగురు మద్యం సేవించిన వాహనాదారులు పట్టుబడ్డారు,వారిలో ఓ డి.సి.ఎం.,ఓ ఆటో, ముగ్గురు త్రీ వీలర్ వాహనాదారులు మద్యం సేవించి,తమకు పట్టుబడినట్లు ట్రాఫిక్ డి.సి.పి.ఎస్. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకనుంచి నగరంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌ను ఏ సమయంలోనైనా నిర్వహిస్తామని, తాగి వాహనాలను నడపడంవల్ల రోడ్డు ప్రమాదాలకు దారితీస్తుంటాయని,అందుకే నగర ట్రాఫిక్ పోలీసులందరు తాగి డ్రైవింగ్ చేసేవారిని ఏమాత్రం వదిలిపెట్టేదిలేదని ఆయన హెచ్చరించారు.

# జేఎన్టీయూహెచ్ పాలేరు టెండర్ అవకతవకలపై ఆరోపణలు, బోధనేతర సంఘాల ఖండన



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : జేఎన్టీయూహెచ్ పాలేరు కళాశాల టెండర్ ప్రక్రియలో అవకతవకలు చోటు చేసుకున్నాయని విద్యార్థి సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ కార్యదర్శి, విజిలెన్స్ అండ్ ఈడీ కమిషనర్, ఏసీబీ డైరెక్టర్, వైస్ ఛాన్సలర్‌కు ఫిర్యాదు చేశారు. డాక్టర్ కరుణాకర్ రెడ్డి, జవ్వాజి దిలీప్, అశోక్, తేజ, భాను ప్రకాష్ నాయక్, జగన్ లు పాల్గొని టెండర్ రద్దు, ఆడియో లీక్, స్పెసిఫికేషన్ల మార్పులు తదితర అంశాలపై వివరాలను వెల్లడించారు. చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసులు ఏ విధమైన కారణం లేకుండా టెండర్ రద్దు చేసి, నిర్దిష్ట కంపెనీకి అనుకూలంగా మార్పులు చేసినట్లు ఆడియో రుజువుతో కూడిన ఆరోపణలు చేశారు. దీనివల్ల విశ్వవిద్యాలయం ప్రతిష్టకు, ప్రజా ధనానికి నష్టం కలిగిందని పేర్కొన్నారు. ఈ అంశంపై 30 రోజులలో విచారణ జరిపి, నిర్ధారణకై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక ఇదే రోజు జేఎన్టీయూహెచ్ బోధనేతర సిబ్బంది సంఘాలు మీడియా కథనాలపై సంయుక్త ప్రకటన జారీ చేశాయి. బోధనేతర సిబ్బంది పదోన్నతులు, బదిలీలు పూర్తిగా నియమ నిబంధనల ప్రకారమే జరిగాయని, ఆంధ్ర ప్రాంత ఉద్యోగులకు అన్యాయం జరగలేదని, సీనియారిటీ ఆధారంగానే పదోన్నతులు ఇచ్చినట్లు స్పష్టంచేశారు. ఉపకులపతి, రిజిస్ట్రార్, రెక్టర్‌పై వచ్చిన ఆరోపణలు నిరాధారమని, ఈ కుట్రలు విశ్వవిద్యాలయ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నాయని హెచ్చరించారు. తమ ప్రతిపత్తి, చట్టబద్ధ విధానాల ప్రకారమే యూనివర్సిటీ వ్యవహరిస్తుందని, ఎవరైనా అనుమానాలు ఉంటే ముందుగా అధికారులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి ఆరోపణలు, ఖండనలు కలిపి జేఎన్టీయూహెచ్‌లో టెండర్ వ్యవహారాలపై తీవ్ర చర్చకు దారితీయగా, విద్యార్థి ప్రతినిధులు వర్సిటీ ప్రతిష్టను కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

## సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పీస్ అండ్ కో–ఆర్డినేషన్ సమావేశం



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్, మేజర్ న్యూస్ః బోనాల పండుగను పురస్కరించుకుని ఈనెల 20,21వ తేదిల్లో సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో బోనాల పండుగ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకు పీస్ కమిటీ,బస్తీ సంఘాల ప్రతినిధులు తమ పోలీసులకు పూర్తిగా సహకరించాలని సమావేశంలో పేర్కొన్నారు. గురువారం సుల్తాన్‌బజార్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ నరసింహ ఆధ్వర్యంలో పీస్ అండ్ కో–ఆర్డినేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సుల్తాన్‌బజార్ డివిజన్ ఏ.సి.పి. మైనం మట్టయ్య,ఇన్‌స్పెక్టర్ నరసింహా తదితరులు పాల్గొని ప్రసంగించారు.

---

ఫోటో నెం.17ఎబి–05,06,07....

## వరల్డ్ విజన్ ఇండియా సేవలు ప్రశంసనీయం





సీతాఫలమండి మేజర్ న్యూస్: సీతాఫలమండి వరల్డ్ విజన్ ఇండియా హైదరాబాద్ ఏరియా డెవలప్‌మెంట్ ప్రోగ్రాం వారి ఆధ్వర్యంలో గవర్నమెంట్ గర్ల్స్ ప్రైమరీ స్కూల్, చిలకలగూడ పాఠశాల యందు విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్స్ ఇవ్వడం జరిగింది. వీరితో పాటుగా అంగన్వాడి కేంద్రంలో గల బరువు తక్కువగా ఉన్న పిల్లలకు పౌష్టికాహార కిట్టును కూడా అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ అసోసియేటెడ్ డైరెక్టర్ సాంసంను బంటు విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో తల్లితండ్రులు చెప్పిన మాట, గురువులు చెప్పిన మాట తప్పనిసరిగా పాటించి ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగ్స్ అందచేసారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనెజర్ పివి కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక, వరల్డ్ విజన్ ఇండియా సిబ్బంది విజయ్‌కుమార్, మార్టిన్, టి. విజయ్‌కుమార్, అంగన్వాడి టీచర్ రోజా రాణి, కమ్యూనిటి మొబిలైజర్ ఎల్ల స్వామి, సౌందర్య, దూది బావి కాలనీ నాయకులు నరసింహ, ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివారెడ్డి జన్మదిన వేడుకలు...



కూకట్ పల్లి మేజర్ న్యూస్: బాలానగర్ ఇండస్ట్రియల్ న్యూ కోపరేటివ్ ట్రాన్స్పోర్ట్ సర్వీస్ అధినేత శివారెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఆయన జన్మదిన వేడుకలకు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. పారిశ్రామిక వాడలో పనిచేస్తున్న కార్మికులకు ఐక్యత కోసం పనిచేస్తానని ఆయన అన్నారు. కార్మికులకు ఎటువంటి సమస్య ఎదురైన తాను ముందుండి సమస్య పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవజీవనర్ కాలనీ జనరల్ సెక్రెటరీ ఆర్కే రాజు, శివాలయం మాజీ చైర్మన్ కుక్కల రాము ముదిరాజ్, తుల్జా భవాని క్లాత్ ఎంపోరియం యజమాని బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు

# కథక్...!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కథక్ కళా క్షేత్ర 38వ వార్షికోత్సవం త్యాగరాయ గాన సభలో జరిగింది. సాహితీవేత్త ఓలేటి పార్వతీశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొత్త శ్రీనివాస్ లంకా లక్ష్మీ నారాయణ శంకర నారాయణ ఎం ఏ హమీద్ టీ. చంద్ర శేఖర్ అతిథులుగా హాజరయ్యారు.మాస్టర్ రోహన్ దహాల్ మాస్టర్ సుబ్రాత్ సర్కార్ గురు యోగిని ఖానర్కర్ గురు సంజుక్త ఘోష్ కథక్ సమ్మోహనంగా సాగింది.సంస్థ డైరెక్టర్ డా. అంజు బాబు శోభా గుప్త వేడుకను సమన్వయము చేశారు. మోహన్ క్రి ష్ణ యాంకరింగ్ చేశారు.

# అంగరంగ వైభవంగా గోషామహల్ చందన్‌వాడి బోనాల ఉత్సవాల సంబరాలు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ఃగోషామహల్ చందన్‌వాడి పరిసర బస్తీవాసులు బుధవారం,గురువారం బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు బస్తీవాసులు స్థానికంగానున్న అమ్మవారి దేవాలయాల్లో అమ్మవారికి సామూహిక బోనాలు,ఫలహార బండ్ల ఊరేగింపు, తొట్టెల ఊరేగింపును నిర్వహించి, అమ్మవారికి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నేతలు,స్థానిక కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోషామహల్ పోలీసులు భారీ పోలీసు బందోబస్తును నిర్వహించారు.

---



# బీసీలను బలి చేస్తున్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు



**- బీసీ రిజర్వేషన్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుంది**

**- సమాజ్వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ సింహాద్రి**

కాప్రా, మేజర్ న్యూస్: ప్రభుత్వ ఆర్డినెన్స్ తో 42 శాతం బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో ఇవ్వడం సులభమైనది కాదని సమాజ్వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ సింహాద్రి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...అసెంబ్లీలో ఏకగ్రీవంగా బిల్ పాస్ చేస్తూ భారత ప్రెసిడెంట్ కు పంపినప్పటికీ కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎలాంటి ఒత్తిడి తీసుకురాలేదన్నారు. రాష్ట్రంలోనీ ప్రతిపక్ష పార్టీలైన బిఆర్ఎస్, బిజెపిలు బీసీ రిజర్వేషన్లను పట్టించు కోవడం లేదని విమర్శించారు.ఇది పార్టీల మధ్య సమస్య కానే కాదన్నారు. బీసీ రిజ ర్వేషన్ల పెంపు అనేది రాష్ట్రా నికి సంబంధించినదని, 60 శాతంగా ఉన్న బీసీలు, గత ఏడు దశాబ్దాలుగా అధికారం నుండి వెలివేయబడుతున్నా రని తెలిపారు. రాజ్యాంగం ఎలాంటి సీలింగును విధిం చనప్పటికీ కోర్టు తీర్పులతో 50% సీలింగ్ ప్రక్రియ మొదలైందన్నారు. 42% బీసీ రిజర్వేషన్లు పార్లమెంటు తీర్మానంతో 9 వ షెడ్యూల్ లో చేర్చితేనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. క్రింద పౌర సమాజం ఒత్తిడితో రాష్ట్ర ప్రభుత్వ%శీ% అయిష్టంగానే అడుగులు వేసిందని విమ ర్శించారు. సామాజిక న్యాయం కోర్ ఎజెండాగా చెప్పుకునే కాంగ్రెస్ ఆచరణ లో లోప భూయిష్టంగా వ్యవహరిస్తుందని విమర్శిం చారు. అసెంబ్లీలో ఏకగ్రీవంగా బీసీల పట్ల స్పందించినప్పటికీ పార్టీల ఐక్య కార్యాచరణ వైపు కాంగ్రెస్ నడిపించ లేక పోయిందన్నారు. పలు సమస్యల పట్ల ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేస్తూ వస్తున్నది. కానీ రిజర్వేషన్ల సీలింగ్ను ఎత్తివేయడానికి బిజెపి ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎలాంటి ఒత్తిడి తీసుకు రావడం లేదన్నారు. కనీసం ప్రధాన మంత్రికి ఒక్క రిప్రజెంటేషన్ కూడా ఇవ్వలేదన్నారు. బీసీ రిజర్వేషన్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమని కనబరుస్తూ వస్తున్నది. ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 42% బీసీ రిజర్వేషన్ల పట్ల ఐక్య కార్యాచరణ చేపట్టాలని ప్రొఫెసర్ సింహాద్రి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సమాజ్వాది పార్టీ ఉపాధ్య క్షులు డాక్టర్ నిమ్మ తోట వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మణ్ కోకటి తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి డివిజన్ లో రోడ్ సేఫ్టీ డ్రైవ్




కాప్రా, మేజర్ న్యూస్:చర్లపల్లి డివిజన్ లో గురువారం జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ డ్రైవ్ ను ప్రారంభమైంది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నేమూరీ మహేష్ గౌడ్ హజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గుంతలు పడిన రోడ్లని ఈ స్పెషల్ టీం మరమ్మత్తు చేస్తుందన్నారు. డివిజన్లోని అన్ని రోడ్లను సిమెంట్ కాంక్రీట్ తో ప్యాచ్ వర్క్ పూర్తి చేయడం జరుగు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పాండు, ప్రధాన కార్యదర్శి అశోక్, గోపాల్ యాదవ్, జగన్ మోహన్ రెడ్డి, వెంకట్, రవీందర్, అధికా రులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కామినేని' లో తలసీమియా ఉచిత సేవలు భేష్

- రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్వో వెంకటేశ్వర్ రావు

-ఆస్పత్రి ఆడిటోరియంలో 'తలసీమియా' పోస్టర్ ఆవిష్కరణ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: తలసీమియా బాధితుల కోసం 'కామినేని హాస్పిటల్స్' చేస్తున్న స్వచ్ఛంద ఉచిత సేవా కార్యక్రమాలు అభినందనీయమని రంగారెడ్డి డీఎంహెచ్వో డాక్టర్ బలుసు వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కామినేని ఆసుపత్రి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కామినేని హాస్పిటల్స్ రూపొందించిన 'తలసీమియా' బాధితుల కోసం ఉచిత వైద్య చికిత్స పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ..

తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించి, పిల్లలకు తలసీమియా సంబంధిత పరీక్షలు చేసేందుకు సామాజిక బాధ్యతతో కార్పొరేట్ ఆసుపత్రి అయిన కామినేని ఆస్పత్రిలో 'ఉచిత హెమటాలజీ' శిబిరం నిర్వహిస్తుండడం శుభ పరిణామం అన్నారు. తల సీమియా బాధితులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. కామినేని హాస్పిటల్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్.కె.అంజయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ, ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే ఈ శిబిరంలో పిల్లల వైద్య నిపుణులు, హెమటాలజిస్టు, జెనెటిక్ వైద్య నిపుణులు పాల్గొని పిల్లలకు పలు పరీక్షలు చేస్తారని చెప్పారు.ఈ శిబిరంలో పాల్గొని, ఉచితం గా పరీక్షలు చేయించుకోవాలనుకునేవారు 8985450534 అనే నంబరులో సంప్రదించవ చ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు డాక్టర్ పాపారావు, డాక్టరు షిభా, డాక్టర్ పూనమ్, డాక్టర్ రాధిక, జిల్లా ఉప వైద్య అధికారులు డాక్టర్ పూర్ణిమ, డాక్టర్ వి. విజయలక్ష్మి, డాక్టర్ గీతా, డాక్టర్ నాగేంద్ర బాబు, ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఓటి /కంపెన్సేషన్ పై జలమండలి కార్మికులు ఆందోళన చెందవద్దు

- **ఓ.టి / కంపెన్సేషన్ జలమండలి నిలుపుదల చేయలేదు**
- **జలమండలి కార్మికులు ఆందోళన చెందవద్దు**
- **జలమండలి ఎండి కె. అశోక్ రెడ్డి తో చర్చించాము**
- **ఓ.టి చేస్తే తప్పకుండ కంపెన్సేషన్ వస్తుంది**
- **బి.ఆర్.టి.యు నేత రాంబాబు యాదవ్ అసత్య ప్రచారాలు చేస్తే తాటతీస్తాం**
- **జలమండలి కంగర్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ల రాజిరెడ్డి**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గ్రేటర్ హైదరాబాద్ మరియు శివారు మున్సిపాలిటీల ప్రజలకు ప్రతిరోజు స్వచ్ఛమైన త్రాగు నీరు, మురుగు శుద్ధి పనులు చేస్తున్న క్రింది స్థాయి ఉద్యోగులు ఓ.టి / కంపెన్సేషన్ నిలుపుదల విషయంపై ఎవరు ఆందోళన చెందవద్దని, ఓ.టి / కంపెన్సేషన్ నిలుపుదల చేయలేదని, ఓ.టి చేసిన కార్మికులకు గతంలోమాదిరి కంపెన్సేషన్ ఇప్పించబడుతుందని ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జలమండలి కంగర్ యూనియన్ అధ్యక్షులు మొగుళ్ల రాజిరెడ్డి తెలిపారు. రాంబాబు యాదవ్ వంటి నకిలీ కార్మిక నేతలు ఓ.టి / కంపెన్సేషన్ పై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని కార్మికులు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. కొంతమంది అత్యవసర విభాగం కార్మికులు 8 గంటలకు బదులుగా 12 గంటలు లతోపాటు సెలవు దినాలలో ఓ.టి పని చేస్తున్నారని, వారికీ తప్పకుండ కంపెన్సేషన్ ఇప్పించబడుతుందని, అధికారులు తిరస్కరిస్తే కంగర్ యూనియన్ దృష్టికి తీసుకరావాలని కోరారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కార్మిక పక్షపాతి అని, కార్మికులకు అన్యాయం జరిగితే సహించరని గుర్తు చేసారు. ఓ.టి చేస్తున్న కార్మికుల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని లేబర్ యాక్ట్ ప్రకారం శాఖపరమైన ఉత్తర్వులు జలమండలి ఎండి కె. అశోక్ రెడ్డి జారీచేశారని, ఈ విషయమై ఆయనతో చేర్చించమని, కార్మికులు ఓ.టి చేస్తే తప్పకుండ కంపెన్సేషన్ వస్తుందని, దీనిపై యూనియన్ నం. 2873 అధ్యక్షులుగా చలామణి అవుతున్న రాంబాబు యాదవ్ అసత్య ప్రచారాలు చేసి కార్మికుల మధ్య గందరగోళం సృష్టించడం దుర్మార్గమన్నారు. జలమండలిలో రాంబాబు యాదవ్ కార్మికులకు మోసాలు తప్ప , చేసింది ఏమిలేదని, దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఇప్పటికే జలమండలిలో క్రింది స్థాయి కార్మికులు చాలా తక్కువగా ఉన్నారని, ఉన్న కార్మికులపై పనిభారం అధికంగా పడుతుందని, కాంగార్ యూనియిన్ ఈ విషయాన్ని ప్రభుత్వం మరియు ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని, జలమండలి కార్మికుల హక్కులను సాధించిపెట్టడంలో కాంగార్ యూనియన్ ఎల్లప్పుడు ముందుంటుందని అయన తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతున్న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రతిష్టను దెబ్బతీస్తూ అసత్య ప్రచారాలు చేస్తే ఉరుకునేదిలేదని, తాటతీస్తామని మొగుళ్ల రాజిరెడ్డి బిఆర్ఎస్ నేతలను హెచ్చరించారు.

# కేర్ బంజారాలో అరుదైన ఘనత

**8 గంటల్లో 17 కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు**



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: బంజారాహిల్స్ లోని కేర్ హాస్పిటల్స్లో అరుదైన ఘనత నమోదైంది. ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సంజీబ్ కుమార్ బెహెరా ఒకే రోజు, ఒకే వేదికపై 17కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు మొత్తం 8 గంటల వ్యవధిలో ఈ శస్త్రచికిత్సలు పూర్తయ్యాయి. ఇవన్నీ ఒక్క డాక్టరే చేపట్టడం ప్రత్యేకతగా నిలిచింది. దేశవ్యాప్తంగా ఉన్న ఆర్థోపెడిక్ కేంద్రాల్లో కూడా ఇటువంటి అధిక పరిమాణ శస్త్రచికిత్సలు ఒకే సర్జన్ చేయడం చాలా అరుదుగా చూస్తాం.ఈ విజయంతో కేర్ బంజారా హాస్పిటల్స్ క్లినికల్ నాణ్యత, ప్రతిభ, సామర్థ్యాలను మళ్లీ నిరూపించుకుంది. దేశంలోనే అగ్రశ్రేణి మస్క్యులోస్కెలెటల్ కేర్ అందించే ఆసుపత్రుల సరసన నిలిచింది.ఈ సందర్భంగా బంజారా హిల్స్లోని కేర్ హాస్పిటల్స్ ఆర్థోపెడిక్, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీ విభాగం క్లినికల్ డైరెక్టర్, హెచ్ఓడి డాక్టర్ సంజీబ్ కుమార్ బెహెరా మాట్లాడుతూ, "ఇది సంఖ్యల కోసం పోటీ కాదు. కేర్ బంజారాలో ఉన్న బలమైన వ్యవస్థ, అనుభవజ్ఞులైన వైద్య బృందం మద్దతుతో, అధిక వాల్యూమ్ని సైతం నాణ్యతతో నిర్వహించగలమ న్నది మా లక్ష్యం. ఈ విజయం అన్ని విభాగాల సహకారంతో సాధ్యమైంది." అని చెప్పారు.ఈ ఘనతతో, కేర్ బంజారా హాస్పిటల్స్ శస్త్రచికిత్సకు ముందు, తరువాత పద్ధతుల్లోనూ, క్లినికల్ ప్రోటోకాల్స్ లోనూ మెరుగైన ప్రమాణాలను పాటిస్తున్నదన్న విషయం మరోసారి స్పష్టం అయింది.కేర్ హాస్పిటల్స్ జోనల్ సీఓఓ బిజు నాయర్ మాట్లాడుతూ, "ఇది కేవలం వైద్య కృతికౌశల్యం మాత్రమే కాదు, కేర్ బంజారాలో జరుగుతున్న లోతైన మార్పుల సూచిక కూడా. మా వైద్య బృందాలు సమష్టిగా పనిచేస్తూ, వేగవంతమైన సేవ, నాణ్యమైన ఫలితాల కోసం కృషి చేస్తున్నాయి. కేర్ బంజారాను ఒక నమ్మదగిన శస్త్రచికిత్స కేంద్రంగా మారుస్తున్నాం." అని తెలిపారు.ఈ తరహా ఘనతలు దేశవ్యాప్తంగా ఉన్న ఉన్నత శ్రేణి వైద్య సంస్థల్లో కేర్ హాస్పిటల్స్ బంజారాకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెడుతున్నాయి. సామర్థ్యం, స్థిరత, స్పష్టమైన దిశలో నడిచే నాయకత్వం, ఇవన్నీ కలిసే ఈ విజయానికి బలమైన ఆధారాలు.

# ప్రవేటు వెంచర్ల కోసం అధికారులు రోడ్ల నిర్మాణానికి సహకరించడం బాధాకరం : ఆకుల సతీష్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రవేటు వెంచర్ల కోసం అధికారులు రోడ్ల నిర్మాణానికి సహకరించడం బాధాకరమని, ప్రజా అవసరాలకు ఇబ్బంది కలిగిస్తున్న మల్లంపేట నుండి బాచుపల్లి వారికి మాస్టర్ ప్లాన్ రోడ్డు వేయడానికి సహకరించరు గాని ప్రైవేట్ రోడ్లకు ఎలా సహకరిస్తారని ఆకుల సతీష్ ప్రశ్నించారు. గురువారం దుండిగల్ మున్సిపల్ పరిధిలో బౌరంపేట సర్వే నంబర్166/1,3 లావణ్య పట్టా భూమి నుంచి రెవెన్యూ అధికారుల నుంచి ఆనుమతుల్లేకుండా దాదాపు 5 ఎకరాల పైచిలుకలో ప్రవేట్ వెంచర్ 40 ఫీట్ల రోడ్డు నిర్మాణం జరుగుతున్న రెవెన్యూ మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకుండా ప్రత్యక్షంగా పరీక్షంగా సహకరించడంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని దుండిగల్ ఎంఆర్ఓ, మున్సిపల్ కమిషనర్ కి ఆకుల సతీష్, ఏ%శీ%బరి ఆంజనేయులు కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సర్వే నెంబర్లు అయినా 166/1,3 నందు దాదాపు 5 ఎకరాల స్థలంలో కలెక్టర్ ఎన్ఓసి లేకుండానే వెంచర్ వారే రోడ్డు నిర్మాణ పనులు బౌన్సర్ చేస్తున్నారంటే మున్సిపల్ రెవెన్యూ అధికారుల సహకారం లేకుండా ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. అనుమతులు లేని ప్రభుత్వ భూమిలో నుంచి ప్రైవేట్ వెంచర్ రోడ్డు నిర్మాణానికి సీఎంఓ ఆఫీస్ నుంచి ఫోన్లు వచ్చాయని చెప్పుకోవడం విడ్డూరమని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు నిర్మాణ పనులకి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆఫీస్ వారు ఎలా సహకరిస్తారని, ఒకవైపు ముఖ్యమంత్రి ప్రభుత్వ భూములను కాపాడాలని హైడ్రా ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటుంటే మరొకవైపు వెంచర్ రోడ్డు కోసం ఒక కాంగ్రెస్ నాయకుడు సీఎం ఆఫీస్ పేరు చెప్పి పనులు చేయడం విడ్డరంగా ఉందనన్నారు. తక్షణమే ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేని రోడ్డు నిర్మాణం పనులపై తక్షణమే నిలుపుదల చేసి, చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకుండా సహకరిస్తున్న దుండిగల్ కమిషనర్, ఎంఆర్ఓ పై శాఖ పరంగా చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, చందు, రాజు, శ్రీనివాస్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

